


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

బుధవారం 24 సెప్టెంబరు 2025 పేజీలు 8


# అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే ఉగ్ర

**ప్రభుత్వ ఆసుపత్రులను నిర్లక్ష్యం చేసిన గత పాలకులు - కనిగిరిలో ఫ్లోరైడ్ సమస్యలతో ప్రజలు**

**వైద్యులు, సిబ్బందిని తక్షణమే నియమించాలి - వంద పడకల ఆసుపత్రిగా నిధులు మంజూరు చేయాలి**

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలను వంద పడకల హాస్పిటల్‌గా పూర్తిస్థాయిలో నిర్మించడానికి అవసరమైన ఫండ్స్ ఇవ్వాలని అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. కనిగిరి ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్యతో చాలామంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇటీవల ఫ్లోరైడ్ సమస్యతో 70 మంది మృతి చెందారని సభ దృష్టికి తీసుకెళ్లారు. డయాలసిస్ కేంద్రంలో ఇప్పుడు కూడా రోజూ 130 మందికి డయాలిసిస్ జరుగుతుంది. అదే విధంగా కనిగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గతంలో హాండ్రెడ్ బెడ్ హాస్పిటల్‌గా ఉండేది అయితే గత పది సంవత్సరాలుగా గత పాలకుల నిర్లక్ష్యం వల్ల దాన్ని మళ్లీ ఫిఫ్టీ బెడ్ చేశారు. ఇటీవలే దాతల సహకారంతో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ అదేవిధంగా నార్మల్ డెలివరీ జరగడానికి మంచి డెలివరీ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది.గత పది సంవత్సరాల నుంచి జరగని ఆపరేషన్స్(సిజేరియన్స్) తిరిగి కూటమి పాలన వచ్చాక జరుగుతున్నాయి. ఈ మూడు నెలల్లో దాదాపు నూట తొంభై ఎనిమిది డెలివరీలు




జరిగాయి. ఇందులో నార్మల్ డెలివరీ నూట యాభై ఎనిమిది, సిజరియన్ సెక్షన్ ద్వారా నలభై మందికి జరిగింది. ప్రైవేట్ హాస్పిటల్‌కు వెళ్ళితే యాభై వేల రూపాయల నుంచి లక్ష రూపాయలు చార్జ్ చేసే పరిస్థితి ఉన్న పరిస్థితుల్లో ఇక్కడ 198 మంది పేషెంట్స్ రూపాయి ఖర్చు లేకుండా కరిగిరి ప్రభుత్వ హాస్పిటల్‌లో ఆపరేషన్ చేసుకోవడం జరిగింది. అయితే హెల్త్ మినిస్టర్ అనుమతితోనే రాష్ట్రంలోనే మొదటిగా కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిని అత్యాధునికంగా చేసి కంగారు మదర్ కేర్ విధానాన్ని తీసుకురావడం జరిగింది. ఇందుకు అవసరమైన నిధులన్నీ కూడా దాతల సహకారంతో చేశాం. దాతల సహకారంతో 60 లక్షలతో అభివృద్ధి చేసాం. ఆసుపత్రిని అయితే అత్యాధునికంగా తయారు చేసుకున్నాం కానీ ఇక్కడ సిబ్బంది కొరత ఇబ్బందికరంగా ఉంది. డాక్టర్ సునీతను డెప్యూటేషన్‌తో తీసుకురావడం వల్ల ఇవన్నీ కూడా చేయడం జరిగింది. కనిగిరి డయాలసిస్ సెంటర్ ఏజెన్సీ నడుపుతుంది ప్రైవేట్ సంస్థ నిర్వహించే ఈ సెంటర్ పై ఫిర్యాదులు వస్తున్నాయి. ఇటీవల మంత్రి సహకారం వలన సుమారు ఐదు లక్షలకు పైగా కనిరిగి హాస్పిటల్ కు కేటాయించడం పట్ల ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పుడు కనిగిరిలో జనరల్ మెడిసిన్ డాక్టర్, సర్జన్ పోస్ట్ ఖాళీగా ఉన్నాయి. గైనకాలజిస్ట్ ఇద్దరు ఉన్నారు. కానీ సెలవులో వెళ్ళిపోయారు. పోస్ట్‌లు అయితే వేకెన్సీ ఉన్నాయి అదే విధంగా అనస్థీషియా డాక్టర్లు కూడా అందుబాటులో లేరు. పిహెచ్‌సిలలో కూడా మెడికల్ ఆఫీసర్లు కూడా లేక ఇబ్బందికరంగా ఉంది. కర్మజాలి వచ్చే జబ్బులకు డబ్బులు లేక ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుంది కాబట్టి ప్రత్యేక దృష్టి సారించి డాక్టర్లను, సిబ్బందిని నియమించి తోడ్పాటు అందించి వెనుకబడిన కనిగిరి ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు.



చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం అమ్మవారు శ్రీ గాయత్రిదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, సతీమణి శిద్దా లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో శ్రీ వాసవి అమ్మవారికి పాంచామృత సుగంధ ద్రవ్య అభిషేకాలు నిర్వహించారు.

8 లో...

## రైతులకు నష్టాలు రాకుండా చూడాలి

**ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి: కలెక్టర్ పి.రాజాబాబు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: వ్యవసాయాన్ని రైతుకు లాభసాటిగా చేయడమే లక్ష్యంగా వ్యవసాయ సంబంధిత అధికారులు పనిచేయడంతో పాటు జిల్లా సమగ్రాభివృద్ధి లో భాగంగా ఈ సంవత్సరం 15 శాతం వృద్ధిరేటే లక్ష్యంతో వ్యవసాయం, అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, వ్యవసాయ, అనుబంధ శాఖలైన హార్టికల్చర్, పశుసంవర్ధక, మైక్రో ఇరిగేషన్, సహకార, ప్రకృతి వ్యవసాయం, మత్స్యశాఖల అధికారులతో సమావేశమై ఆయా శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ, దాని అనుబంధ రంగాల్లో 15 శాతం వృద్ధిరేటే లక్ష్యం సాధించేలా కార్యా చరణ ప్రణాళికను రూపొందించుకొని అందుకను గుణంగా లక్ష్య సాధనకు సంబంధిత

మిగతా 6లో

## ప్రజలను అప్రమత్తం చేయాలి



- ముంపు మండలాల సర్పంచులు, అధికారులతో సమీక్ష సమావేశం
- కరకట్ట పలుచోట్ల బలహీనతపై కలెక్టర్‌కు వినతులు
- తక్షణ చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాలను గుర్తించండి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్‌కుమార్

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: విజయవాడ ప్రకాశం బ్యారేజీ ఎగువ భాగంలో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో కృష్ణా నదికి వరద వచ్చే సూచనలు కారణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు ఎండిఓ కార్యాలయం సమావేశ హాలులో మంగళవారం వరదముంపు మండలాలైన

మిగతా 6లో



## మెరుగైన విద్యతో పాటు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

**విద్యాశాఖాధికారులకు కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పిల్లలకు మెరుగైన విద్యతో పాటు వారి ఆరోగ్యంపైనా సమాన దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పాఠశాల, జూనియర్ కళాశాలల స్థితిగతులు, విద్యాసంబంధ విషయాలపై మంగళవారం సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ప్రకాశం భవనంలో ప్రత్యేకంగా ఆయన సమీక్షించారు. విద్య, వైద్యం, ప్రజలకు తాగునీరు తన ప్రాధాన్యత అంశాలని ఆయన పునరుద్ఘాటించారు. కేవలం రెగ్యులర్ విధులకే పరిమితం కాకుండా, స్థానికంగా ఉన్న ఆయా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి, వాటిని పరిష్కరించి మెరుగైన ఫలితాలు రాబట్టేలా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కాగా, జిల్లాలో వివిధ కేటగిరీల వారీగా ఉన్న పాఠశాలలు, కళాశాల వివరాలను డీఈవో ఏ. కిరణ్ కుమార్, ఆర్.ఐ.ఓ. ఆంజనేయులు ఈ సందర్భంగా కలెక్టర్‌కు వివరించారు. పైతరగతులకు విద్యార్థులు ప్రమోట్ అవుతున్న, చేరుతున్న తీరును, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం,

మిగతా 6లో

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అద్దంకి డివిజన్ విద్యుత్తు అధికారుల సమీక్షలో సిఎండి పుల్లారెడ్డి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి సింగర కొండ రహదారిలోని డివిజన్ కార్యాలయం వద్ద విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశంలో ఏపీ సీపీడీసీఎల్ సీఎండి పుల్లారెడ్డి పాల్గొన్నారు. ఎస్ ఈ ఆంజనేయులు అధ్యక్షత వహించారు. విద్యుత్తు జాతీయ సంపద అని, దాని వృదాను అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సీ.ఎం.డి పి.పుల్లారెడ్డి అన్నారు. గ్రామాల్లో వీధిదీపాలు నిరంతరాయంగా వెలుగుతున్న విషయమై అడగగా గతంలో సర్పంచిలు బాధ్యతగా వీధి దీపాల నిర్వహణ చేపట్టారని ఇపుడు ఆ పరిస్థితి లేని కారణంగానే నిరంతరం వెలుగుతున్నట్లు చెప్పారు.



అద్దంకి డివిజన్లో ఇంకా 1400 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల కోసం రుసుము చెల్లించారని వీరందరికీ డిసెంబర్ నాటికి కనెక్షన్లు పూర్తి చేస్తామన్నారు. విద్యుత్తు బకాయిలు భారీగా పెరిగి పోయాయని, గ్రానైట్ కర్మాగారాలకు అందాల్సిన రాయితీల్లో జాప్యం కారణంగా బకాయిలు పెరిగిపోయాయన్నారు. విద్యుత్తు నెలవారీ బిల్లుతోపాటు బకాయి బిల్లులో ప్రతినెలా పది శాతం వసూలు చేయాలనే లక్ష్యాలను సిబ్బందికి ఇచ్చినట్లు వెల్లడించారు. ప్రస్తుతం సంతమాగులూరు మండలం ఎల్చూరులో 132కే వీ విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణానికి అన్ని రకాల అనుమతులు పొందినట్లు చెప్పారు. కొప్పరం, మల్లాయపాలెం, టిడ్కో, యద్దనపూడిలో నూతన విద్యుత్తు కేంద్రాలు నిర్మాణదశలో ఉన్నట్లు చెప్పారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు పెరిగాయన్నారు. కార్యక్రమంలో ఉన్నతా ధికారులు ఏ. మురళీకృష్ణ, అద్దంకి ఈ ఈ నల్లూరి మస్తాన్ రావు, డీ.ఈ దామోదరం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మహిళలకు ఉచిత వైద్య శిబిరం

నగరం, మేజర్ న్యూస్: స్థానిక మండల పరిధిలోని ఏలేటిపాలెం శివారు వెలమవారిపాలెంలో సేవా పక్షోత్సవాల్లో భాగంగా ధూళిపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలను నిర్మిస్తారన్నారు. మహిళలకు వ్యాధుల నిర్ధారణకు స్క్రీనింగ్ పరీక్షలు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధూళిపూడి పిహెచ్‌సీ వైద్యాధికారి రెబ్బా జాన్‌ప్రసాద్, విష్ణుప్రియ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు కొలగాని సునీత, సీనియర్ నాయకులు రాంపల్లి జగన్నాథశాస్త్రి, మండల కన్వీనర్ అంకెం శివనాగేశ్వరరావు, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య ఉపకేంద్రంలో అవగాహన

భట్టిప్రోలు.మేజర్‌న్యూస్: నా స్వస్థ శక్తి పరివార అభియాన్ కార్యక్రమము పెదపులివర్రు టీవీ ఆరోగ్య ఉపకేంద్రం వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నందు నిర్వహించటం జరిగింది.మహిళలు ఆరోగ్యంగా ఉన్నట్లయితే కుటుంబ సభ్యుల ఆరోగ్యం బాగుంటుంది ఈ కార్యక్రమాన్ని బట్టిప్రోలు మండల పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకటలలిత నాగమల్లేశ్వరరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ అందిస్తున్న 16 రకాల సేవలను గురించి ప్రజలకు అవగాహన కల్పించి అందరూ ప్రభుత్వం అందిస్తున్న సేవలను పొందాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జి అబ్రహం లింకన్ మరియు సూపర్వైజర్లు సూపర్వైజర్లు వై శ్రీనివాస్, ఎంకటేశ్వరమ్మ,ఎం ఎం హెచ్ పి కే ఆశాజ్యోతి ఏఎన్‌ఎంలు వి లీల రాణి,ఎన్ ఉషాదేవి,ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతులకు యూరియా పంపిణీ

నిజాంపట్నం, మేజర్ న్యూస్: రైతులకు సాగు నీటితోపాటు యూరియా వాటికి తోడు వర్షాలు సమృద్ధిగా అందుతున్నాయని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు అన్నారు. మంగళవారం అడవులదీవి గ్రామంలో ఎస్సై బత్తుల బాబురావు పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించి యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో సిహెచ్. విజయరాజు తో పాటు అడవుల దీవి ఎస్సై బి. బాబురావు మరియు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే నిజాంపట్నం పిఎసిఎస్ లో అధ్యక్షుడు మైలా నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి సిహెచ్. విజయరాజు రైతులందరికి యూరియా అందేలా పరీక్షించా రు. కార్యక్రమంలో డైరెక్టర్ మీరయ్య, పిఎసిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఎంపిడివోగా సిహెచ్ శేఖర్ బాధ్యతలు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవానిపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా సిహె చ్ శేఖర్ మంగళవారం బాధ్యతలను చేపట్టారు. బాపట్ల జిల్లా వేమూరు మండల ఈఓపిఆర్డిగా పనిచే స్తున్న శేఖర్ ను పిట్టల వానిపాలెంకు నియమించారు. పూర్వపు ఎంపీ డీవో ఐ.సత్యనారాయణ అనారోగ్యం కారణంగా సెలవులపై వెళ్లారు. ఆయన స్థానంలో ఈఓపిఆర్డిగా విధులు నిర్వహించిన ఎలీషా బాబు ఇంచార్జ్ ఎంపీడీ వోగా విధులు నిర్వహించారు. ఎలీషా బాబు నుంచి శేఖర్ బాధ్యతలు స్వీకరించారు.

## శ్రీ మహేశ్వరిదేవిగా వాసవి అమ్మ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: దసరా ఉత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం నాటికి రెండవ రోజుకు చేరాయి.స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి అమ్మవారు శ్రీమహేశ్వరి దేవిగా,శ్రీ పార్వతి అమ్మవారు శ్రీ వైష్ణవి దేవిగా భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారి పూజలో తూనుగుంట్ల వెంకట సురేష్ కుమార్..రోజా రాణి,శిరం పూర్ణచంద్రరావు.. పద్మావతి,నంబూరు వెంకట కృష్ణమూర్తి, లక్ష్మీ శ్యామల,మాచర్ల సాంబశివ రావు, లక్ష్మీ కుమారి,ఆత్మూరి వాలేశ్వరరావు, భవాని,చింతలపూడి శ్రీనివాసులు పరమేశ్వరి, చుండూరు గోపాలకృష్ణ పూర్ణచంద్రరావు.. కళ్యాణి,తూనుగుంట్ల మల్లికార్జునరావు..వెంకట సుజాత,నేరెళ్ల సత్యనారాయణ.. రాజేశ్వరి దంపతులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. లక్కీ డీప్ ప్రైజ్ ను భట్టిప్రోలు, అద్దేపల్లి శ్రీ వాసవి ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు స్పాన్సర్ చేశారు.బతుకమ్మ పూజలను మాటూరు వెంకట నాగ స్వరూప రాణి,మాటూరు గృహలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.





## పౌష్టికాహార విలువలపై ప్రజలకు అవగాహన

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: పౌష్టికాహార విలువలు పై ప్రజలకు అవగాహన కల్పించాలని మోదుకూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు.మంగళవారం ప్యాపర్రు అంగన్వాడీ కేంద్రంలో పోషక మాసోత్సవాల కార్యక్రమంను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గర్భిణీలు బాలింతలకు అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలను తక్కువ ఖర్చుతో పోషక విలువలు ఉండే విధంగా తయారు చేసే విధానాన్ని అంగన్వాడీ కార్యకర్తలు తెలియజేశారన్నారు. కార్యక్రమంలో ఆకుకూరలతో తయారయ్యే పదార్థాలను అంగన్వాడీ కార్యకర్తలు ప్రదర్శనగా ఉంచారు. కార్యక్రమంలో జ్యోతి,విజయ,కుమారి, సుజాత, భాగ్యలక్ష్మి,వరలక్ష్మి, గర్భవతులు పాల్గొన్నారు.



**అమృతలూరు సెక్టార్ పరిధిలో....**

అమృతలూరు సెక్టార్ పరిధిలోని కూచిపూడిలో అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ నాంచారమ్మ ఆధ్వర్యంలో పోషక మాసోత్సవాలను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ నాంచారమ్మ మాట్లాడుతూ తాజా ఆకుకూరలు కూరగాయలు,గుడ్లు,పాలు నిత్యం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తల దుర్గ,సజని,గోవిందమ్మ, భాగ్యలక్ష్మి, విమల, రాణి,జయశ్రీ, తల్లులు పాల్గొన్నారు.

## తక్కువ ఖర్చుతో పౌష్టికాహారం: సిడిపిఓ

చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: తక్కువ ఖర్చుతో పౌష్టికాహారం తయారు చేసుకునే విధానాన్ని ప్రజలకు అంగన్వాడి కార్యకర్తలు తెలియజేయాలని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని ఏ లక్ష్మీదేవి అన్నారు.మంగళవారం ఎడ్లపల్లి అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ శకుంతల ఆధ్వర్యంలో పోషక మాసోత్సవ కార్యక్రమంను అంగన్వాడీలు ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో సిడిపిఓ లక్ష్మీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో రాగి,గోధుమ,రాగులతో పిల్లలకు పొడి, గోధుమ పాయసం, అటుకులతో లడ్డు, ఆకుకూరలతో చపాతీ చేసుకొని తింటే గర్భవతులకు తల్లులకు సమతుల్య ఆహార పోషక విలువలు లభిస్తాయి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్థానికంగా లభ్యం అయ్యే మునగ, తోటకూర, గోంగూర మొదలైన ఆకుకూరలతో తయారయ్యే వంటకాలను గర్భవతులు తీసుకో వాలన్నారు.



కిసోరి బాలికలలో రక్తహీనత నివారి ంచేందుకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆకు కూరలలో తయారయ్యే వంటకాలను అంగన్వాడీ కార్యకర్తలు ప్రదర్శన గా ఏర్పాటు చేసి తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడి లు గర్భవతులు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో అంగన్వాడీ కార్యకర్తలు భ్రమరాంబ, చెంచు లక్ష్మి, మహాలక్ష్మి,శివపార్వతి శాంతకు మారి, శాంభవి, అపర్ణ, గర్భవతులు, తల్లులు పాల్గొన్నారు.



## వరదలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు భట్టిప్రోలు మండలాల్లో వరద ప్రాంతాల్లో బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మంగళవారం పర్యటించారు. వెల్లటూరు, చిన్న పులివర్రు వద్ద బలహీనంగా ఉన్న కరకట్టను పరిశీలించారు. దోనేపూడి చప్టాను పరిశీలించి అధికారులతో మాట్లాడారు.వరద ఉధృతి పెరుగుతుంది కనుక భట్టిప్రోలు కొల్లూరు రేపల్లె లలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మండలాల్లోని అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ పర్యటనలో రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి ఉన్నారు.



## ఉచిత దంత వైద్య పరీక్షలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసికోవాలని నిర్వాహకులు పెనుమెత్స సత్యనారాయణ రాజు అన్నారు. కర్లపాలెం పెద్దింటమ్మ తల్లి కల్యాణ మండపంలో దసరా మహోత్సవాలను పురస్కరించుకుని ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బాపట్ల దంత వైద్యశాల డాక్టర్ ఎం.హనుమంతరావు నాయుడు పాల్గొని 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళ్ళేపల్లి వెంకటేశ్వరరాజు,యాజలి అల్లూరయ్య, బొమ్మనబోయిన సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## వాస్తవ జీవిత పరిస్థితులను తెలుసుకోవాలి

కర్లపాలెం, మేజర్ న్యూస్.విద్యార్థులు చదువుతో పాటు వాస్తవ జీవిత పరిస్థితులను తెలుసుకోవాలని ప్రధానోపాధ్యాయులు బి.సుగుణమణి అన్నారు.కర్లపాలెం మండలం యాజలి పీఎంశ్రీ జడ్పి హెచ్ ఎస్ ప్లస్ లో సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక దసరా ఇంటర్న్షిప్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా హెచ్ ఎం సుగుణమణి మాట్లాడుతూ ఈ ఇంటర్న్షిప్ ద్వారా విద్యార్థులకు ఆటోమోటివ్ టెక్నాలజీ, వ్యవసాయ రంగాలలో ప్రత్యక్ష అనుభవం, తరగతి గది పాఠాలను వాస్తవ జీవిత పరిస్థితులలో అనుసంధానం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టునట్లు సుగుణమణి వివరించారు.

సూర్య www.suryaa.com
బుధవారం 24 సెప్టెంబర్ 2025 3



## ఘనంగా పోషక మహోత్సవ వేడుకలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట కుమ్మరిపాలెం రెండవ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఘనంగా పోషక మాసోత్సవ వేడుకలు జరిగినవి. చిరుధాన్యాలతో ఆహారం తక్కువ ధరతో ఎక్కువ పోషకాలకు సంబంధించి ఫుడ్ ఫెస్టివల్లు ఏర్పాటు చేసి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పేర్నమిట్ట సెక్టార్ సూపర్వైజర్ జి.రమ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం మహిళా పోలీస్ షైనీ, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## 2వ విడతలో కంటి ఆపరేషన్లకు తరలివెళ్లిన వృద్ధులు



కనిగిరి, మేజర్‌న్యూస్:జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో కంటి వైద్య శిబిరం ఇటీవల నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో 95 మందిని మంగళవారం శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. ఆపరేషన్ అనంతరం 25వ తేదీ తిరిగి కనిగిరి రానున్నారు.

# రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన అధికారులు నాయకులు



సంతమాగులూరు మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్ర మం మండలంలో ఘనంగా పంపిణీ చేశారు తంగేడు మల్లీ సజ్జాపురం కొమ్మల పాడు గ్రామాలలో స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ జరిగింది. తంగేడు మల్లీ గ్రామంలో సర్పంచ్ రంగనాథ బాబు సజ్జాపురం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు కంచేటి మురళి కొమ్మలపాడు గ్రామంలో ముస్లిం మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి మోతాదు భాష స్థానిక వీఆర్వోలు పంపిణీ చేశారు కూటమి ప్రభుత్వం చెప్పిన సూపర్‌సిక్స్ పథకాలతో పాటు చేనేతలకు ఆర్థిక సాయం ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 15 వేల రూపాయల ఆర్థికసాయం వంటి అభివృద్ధి పథకాలతో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సారథ్యంలో ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా నాయకులు కంచేటి మురళి మోతాదు భాష అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే సమావేశాలు : ఎంపిపి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రతి మూడు నెలల ఒకసారి మండల సర్వసభ్య సమావేశాలు సమస్యలు పరిష్కారం కోసమే నిర్వహిస్తున్నారని అధికారులు బాధ్యతతో విధులు చేపట్టాలని ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో ఎంపీ నర సింహ రమణమూర్తి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత మండల సర్వ సభ్య సమావేశంలో సమస్యలు ఏమైనా పరిష్కారం అయ్యాయా అంటూ ఎంపీపీ బెల్లం నిర్మల ఇన్చార్జ్ ఎంపీడీవోను ప్రశ్నించారు. దీంతో రెగ్యులర్ ఎంపీడీవో ఒక నెల ట్రైనింగ్ క్లాస్ పోవడంతో తనకు ఇంచార్జ్‌గా ఇవ్వడం జరిగిందని అని సమాధానం ఇచ్చారు. అధికారులు బాధ్యతతో పనిచేయాలన్నారు. ఈ మండలంలో సచివాలయం వ్యవస్థ సక్రమంగా లేదని పలు విమర్శలు వస్తున్నాయని ఎంపీపీ బెల్లం నిర్మల పేర్కొన్నారు. ఇన్చార్జ్ ఎంపీడీవో సచివాలయ వ్యవస్థపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు చేయాలన్నారు. వ్యవస్థను మార్చి విధముగా విధులు చేపట్టాలన్నారు. అనంతరం వివిధ శాఖ అధికారులతో చర్చించారు. ప్రధానంగా సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి ఏర్పాటు చేసి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి.మురళి, వివిధ శాఖ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## కనిగిరి డిపోలో 'స్వచ్ఛతా హి సేవా'

కనిగిరి, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా జరుగుతున్న 'స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమంలో భాగంగా కనిగిరి ఆర్‌టిసి డిపోలో మంగళవారం డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం ఆధ్వర్యంలో స్వచ్ఛతే సేవ-స్వచ్ఛతే భవిష్యత్ అనే నినాదంతో స్వచ్ఛతా హి సేవా శుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్, డిపో పరిసర ప్రాంతాల్లో చెత్త తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ప్రజా రవాణా ఉద్యోగులకు, ప్రయాణికులకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భం గా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అన్నారు. ప్రతి పౌరుడు తన ఇల్లు, వీధి, బస్టాండ్, పబ్లిక్ ప్రదేశాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచే బాధ్యత వహించాలని తెలిపారు. కమిషనర్ పి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం తగ్గించి, పునర్వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా స్వచ్ఛత కేవలం ప్రభుత్వం లేదా సంస్థల బాధ్యత కాకుండా ప్రజలందరి సహకారంతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, సచివాలయం శానిటరీ సెక్రటర్లు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, బి.ఎస్.ఎం సుబ్బారావు, ఆర్.టి.సి సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జిలకర నారాయణను పరామర్శించిన దద్దాల



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సిఎస్ పురం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త జిలకర నారాయణమూర్తి ఇటీవల కాలుకు శస్త్రచికిత్స విషయం తెలిసిన కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జి దద్దాలనారాయణ సిఎస్ పురంలో జిలకరనారాయణమూర్తి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా శస్త్రచికిత్స గురించి జిలకరనారాయణమూర్తిని అడిగి తెలుసుకుని జాగ్రత్తగా ధైర్యంగా ఉండాలని త్వరితగతిన కోలుకోవాలని ఆరోగ్యంపై ప్రత్యేకశ్రద్ధ తీసుకుని జాగ్రత్తలు తీసుకోవాలని దద్దాల సూచించారు. ఈ కార్యక్రమంలోదద్దాల వెంట జిల్లా వైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు మితికేల గురవయ్య, భువనగిరి వెంకటయ్య,మన్నేపల్లిపెద్దన్న, మేకల బాలు, పులిమి ఆదినారాయణ, కటికాల వెంకటరత్నం, షేక్ గౌస్ బాషా, పులి రామిరెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

## పేదరిక నిర్మూలనే పి4 లక్ష్యం: ఎంపిడివో



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు పి4పై సచివాలయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శిక్షణ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే పి4 కార్యక్రమం ప్రధానలక్ష్యమని ఆయన అన్నారు. పి4 కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందిది కీలకపాత్ర అని తెలిపారు. పి4 కార్యక్రమం కోసం రూపొందించిన ప్రత్యేక యాప్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. సచివాలయ సిబ్బంది బంగారు కుటుంబాలకు మార్గదర్శకులకు మధ్య వారధి వంటి వారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## పొల్యూషన్ బోర్డ్ పరీక్షలలో సత్తా చాటిన విద్యార్థి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన షేక్ తురిమెళ్ళ బాజీ సత్తా చాటారు మంగళవారం ప్రభుత్వం విడుదల చేసిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు గ్రేడ్ 2 ఎనాలిస్టు పరీక్షలలో సత్తా చాటినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా పలువులు గ్రామస్తులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రభుత్వ పథకాల లింకేజ్ శిబిరం

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: సార్డ్ సంస్థ ఆధ్వర్యంలో యాక్సెస్ టూ జస్టిస్ ప్రాజెక్ట్ లో భాగంగా యర్రగొండపాలెం ఎంపీడీవో కార్యాలయంలో నిస్సహాయత పిల్లలు, కుటుంబాల కోసం ప్రభుత్వ పథకాల లింకేజ్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం మండల ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ 'ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి వ్యక్తి దాకా చేరడం సమాజ అభివృద్ధికి చాలా ముఖ్యమైంది. విద్య, ఆరోగ్యం, పోషణ, భద్రత వంటి రంగాలలో అందుబాటులో ఉన్న పథకాలపై ప్రజలు తెలుసుకుని వాటిపై అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలి. ఈ కార్యక్రమానికి ఎంఈవో-1 ఆంజనేయులు, ఎంఈవో-2 మల్లునాయక్, సీడీపీవో హేమలత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, జిల్లా స్థాయి బంగారు బాల్యం కమిటీ సభ్యులు, గ్రామ స్థాయి బంగారు బాల్యం కమిటీ మెంబెర్స్, సార్డ్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏల్చూరులో ట్రాన్స్‌ఫార్మర్లలో రాగి తీగ చోరీ



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని ఏల్చూరు గ్రామంలో సోమవారం అర్ధరాత్రి తర్వాత పొలాలలో ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్ఫార్మర్లలో రాగి తీగతో పాటు దొంగలు ఆయిల్ చోరీ చేసిన ఘటన జరిగింది గ్రామానికి చెందిన ఐదుగురు రైతుల పొలాలలో ఈ చోరీ జరిగినట్లు రైతులు తెలిపారు పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

## గన్నవరం, పి.రాళ్లపల్లి గ్రామాల్లో 'పొలంబడి'



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గన్నవరం, పి.రాళ్ళపల్లి గ్రామాలలో మంగళవారం వ్యవసాయశాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి తమ్మినేని శిల్ప పాల్గొన్నారు. వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ ప్రతి రైతు పంట వేసిన తర్వాత ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని అలాగే ఈ పంట ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, పశుసంవర్థక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.


**ONGOLE MUNICIPAL CORPORATION**

E-Procurement Tender Notice No. 874 to 1043/2025-26, Dt. 23-09-2025

| | | | 874 to 1043/2025-26 |
|---|---|---|---|
| 1. | Number of Works | : | 170 |
| 2. | Total value of works | : | Rs. 2697.34 Lakhs |
| 3. | Download Start Time | : | 26.09.2025 @ 4.00 PM |
| 4. | Download End Time | : | 03.10.2025 @ 4.00 PM |

For Details "www.apeprocurement.gov.in, Ph : 9849906600

Executive Engineer,
Ongole Municipal Corporation.



## భువనేశ్వరిదేవిగా వాసవి అమ్మవారు

అద్దంకి, మేజర్‌న్యూస్: శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండో రోజు అమ్మవారినీ భువనేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం ఆలయం వద్ద ఈశ్వర బహుదూర్ వారిచే సంగీతము మరియు డాన్స్ కార్యక్రమము జరిగింది. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు ఎటువంటి సౌకర్యం కలగకుండా పాలకమండలి అధ్యక్షులు ఊటుకూరి రామకోటేశ్వరరావు, కార్యనిర్వహక అధ్యక్షులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అర్మపల్లి హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోకూరి శ్రీనివాసరావు, కోశాధికారి నేరళ్ల శ్రీనివాసరావు, మరియు పాలక వర్గం సభ్యులు నేతృత్వం వహించారు.



## లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని ధన్వంతరి దత్తబాదుకు క్షేత్రంలో అమ్మవారిని లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గాజులు, రవికలుతో పూజ జరిగింది. లలితా సహస్రనామం, దేవి ఖడ్గమాలా స్తుత్రం, త్రిశతి పారాయణ ముత్తైదవులచే సామూహిక కుంకుమార్చన ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు నాగసూరి హనుమత్ ప్రసాద్ పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది.



## వేద గాయత్రీదేవి అలంకరణలో అమ్మవారు

దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక ఆనంద ఆశ్రమంలో కొలువై ఉన్న ఈశ్వరి దేవి అమ్మవారు దసరా శరన్నవరాత్రులు సందర్భంగా రెండవ రోజు మంగళవారం వేద గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి ఆధ్వర్యంలో పూజారి మణిబాబు శర్మ అమ్మ వారికి పంచామృతాభిషేకాలు, అష్టోత్తర శతనామావళి, కుంకుమార్చన వేద గాయత్రి మహా మంత్రాన్ని పఠించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. చుట్టుపక్క గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు దొనకొండ వాస్తవ్యులు మాడిశెట్టి వెంకటేశ్వర్లు, దుర్గ భవాని దంపతులు అల్పాహారం ఏర్పాటు చేశారు.

# వైద్యసేవలను మెరుగుపరచాలి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో వైద్య సేవలను మెరుగుపరచాలని గిద్దలూరు శాసనసభ్యుల ముత్తుముల అశోక్ రెడ్డి స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. పశ్చిమ ప్రకాశంలోని గిద్దలూరు, మార్కాపురం యర్రగొండపాలెం నియోజకవర్గాల్లోని నల్లమల్ల అటవీ ప్రాంతాల్లో చెంచులు, గిరిజనులు అధికంగా నివాసం ఉండటం జరుగుతుందని, వారికి దగ్గర్లో ప్రసూతి కేంద్రాలు లేకపోవటంతో పట్టణాలకు రావాలంటే ప్రయాణ ఇబ్బందులు పడుచున్నారని, చెంచు కాలనీలకు, గిరిజన తాండాలకు దగ్గరలో ప్రసూతి కేంద్రాలను ఏర్పాటు చేసి, దగ్గరలోని మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణలో అక్కడి ప్రజలకు శిక్షణ పొందిన నర్సుల చేత 24 గంటలు మెరుగైన వైద్య సేవలను అందించటం ద్వారా ప్రసూతి మరణాల రేటును తగ్గించవచ్చునన్నారు. రాష్ట్రంలో ఉద్దానం తర్వాత కనిగిరి, గిద్దలూరు ప్రాంతాల్లోనే కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారని, ఈ ప్రాంతాల్లో ఫ్లోరైడ్ నీటి వలన అధిక ప్రజలు కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. కిడ్నీ పేషంట్లకు నియోజకవర్గ కేంద్రాల్లో డయాలసిస్ సెంటర్‌లను ఏర్పాటు చేయటం ద్వారా వారికీ కొంతవరకు ఉపశమనం లభిస్తుందన్నారు. అదే విధంగా గిద్దలూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల గత తెలుగుదేశం హయాంలో 100 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తే, వైసీపీ పాలకులు 40 పడకల ఆసుపత్రిగానే కొనసాగించారని, ప్రస్తుతం గిద్దలూరు పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని, పై అంశాలన్నిటినిపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రిని, ఎమ్మెల్యే కోరారు.





# వైభవంగా శరన్నవరాత్రులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం క్షేత్రంలో ఈనెల 22న ప్రారంభమైన దసరా దేవి శరన్నవరాత్రులు వేద పండితుల చే మంత్రోచ్ఛ రణాలతో మేళతాళాల మధ్య అమ్మవారి ఉత్సవాలు గ్రామోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ దసరా నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకము. కాలపూజ బాల భోగము. గోపూజ. తదనంతరం గణపతి పూజ. పుణ్యాహవాచనము రుత్వికరణము చండీ హెూమం ఉభయ దాతలచే ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమాలు ప్రత్యేక కుంకుమార్చనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.అమ్మవారు రోజుకొక అలంకారంతో భక్తులకు దర్శనమిస్తున్నారు అమ్మవారిని దర్శించి వచ్చిన భక్తులకు దేవస్థానం వారు మరి కొంతమంది భక్తులు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించిన ప్రసాదాలను దర్శించి వచ్చిన భక్తులకు పంపిణీ చేస్తున్నారు.

## శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి ఆలయంలో...







త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం క్షేత్రంలో స్వయంభూగా వెలసిన శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామివారి దేవస్థానంలో గత రెండేళ్లుగా శరన్నవరాత్రి మహెూత్సవాలు జరుగుతు న్నాయి. ఈ ఏడాది కూడా అమ్మవారికి గణపతి పూజతో ప్రారంభమై ప్రత్యేక కుంకుమార్చనలు నిత్య పూజా కార్యక్రమాలు వేద పండితుల మంత్రాలతో మేళ తాళాలతో కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి ఈ కార్యక్రమాలకు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి అనిల్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకులు విశ్వ నారాయణ శర్మ పాలకమండలి సభ్యులు దేవస్థానం సిబ్బంది ఈ కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. వచ్చిన భక్తులకు సహకరిస్తూ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చి ఈ రెండు క్షేత్రాల్లో నవరాత్రులంతా నిద్ర చేసి అమ్మవారిని దర్శించు కునేందుకు అధిక సంఖ్యలో వచ్చారు. పాలకమండలి సభ్యులు సౌకర్యాలు కల్పిస్తున్నారు.



## కలెక్టర్ కలిసిన మాజీ సైనికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వినోద్ కుమార్‌ను మంగళవారం రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంర్ర సాంబశివరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించారు. బాపట్ల జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో రాష్ట్ర అధ్యక్షుని వెంట బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, తాడివాక రుక్మధర రావు తదితరులు ఉన్నారు.

## పేదరికంలో ఉన్న గ్రామాలను 'రమేష్ ఆసుపత్రి' దత్తత

అద్దంకి మేజర్ న్యూస్. మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో గల సత్సంబంధాల నేపద్యంలో నియోజకవర్గ స్థాయిలో పేదరికంలో ఉన్న గ్రామాలను ఆరోగ్య దత్తత తీసుకోనున్నట్లు రమేష్, ఆసుపత్రి ప్రతినిధి ఆర్ భరత్‌అన్నారు. మంగళవారం మధ్యాహ్నం పోతురాజుగండి. వద్ద గల తెదేపా కార్యాలయంలో పార్టీ నేతలతో మాట్లాడారు. కోవిడ్ అనంతరం ప్రజల ఆరోగ్యంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగానే ప్రజల్లో అనారోగ్యం పెరిగిందన్నారు.తెదేపా నేతలు కరి పరమేష్, చిన్ని శ్రీనివాసరావు, చింతా వెంకటేశ్వర రెడ్డి, మండలంలోని ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శోభాయమానంగా పోలేరమ్మ సారె

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని రాజుబంగారుపాలెం నందు మంగళవారం వందలాది మహిళలు ఆధ్వర్యంలో పోలేరమ్మ అమ్మవారి సారె అంగరంగ వైభవంగా, కనులపండుగగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి సారె సందర్భంగా మహిళలు తమ భక్తితో, కోరికలతో కూడిన పసుపు, కుంకుమ, పువ్వులు, పూలు, పండ్లు, చీరతో ,బాణసంచాలతో,డప్పు శబ్దలతో గ్రామంలో విధుల్లో ఊరేగింపుగా బయలుదేరి శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవలయానికి చేరుకోని సాంప్రదాయ పూజలు చేసి సారె సమర్పించారు.గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా వుండి,ప్రజలు సుఖ సంతోషలతో వుండలని పూజలు చేసారు.శ్రీ పోలెరమ్మ సారె సందర్భంగా అలయాన్ని ప్రత్యేక పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు.సారె అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాపులు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఉమా మహేశ్వర్ తనిఖీ



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్, డిసిఆర్బి, ఎస్సీ ఎస్టీ సెల్, కమ్యూనికేషన్, ఇన్ వార్డ్ అవుట్ వార్డ్, పిజిఆర్ఎస్ సెల్, ఐటీ కోర్, ఫింగర్ ప్రింట్ తదితర విభాగాలను మంగళవారం ఎస్పీ స్వయంగా తనిఖీ చేశారు. ఒక్కొక్క విభాగాలలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధుల గురించి తెలుసుకుని మెరుగైన పనితీరు కోసం సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆహ్లాదకర వాతావరణంలో ఒత్తిడికి లోనుకాకుండా విధులు నిర్వహించగలమన్నారు. ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి ఒక్కరు వారి విభాగాలను శుభ్రపరచుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి బాల మురళీకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, డిసిఆర్బి సిఐ శ్రీనివాసరావు, పిజిఆర్ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఆర్ఐలు మౌలుద్దీన్, శ్రీకాంత్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
24 సెప్టెంబర్ 2025



# ప్రజల అర్జీల పట్ల నిర్లక్ష్యం వీడండి





- సకాలంలో సమస్యలను పరిష్కరించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు హెచ్చరిక

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీదారులతో అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ పి.రా బాబు స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉద్యోగులు, అధికారులు ప్రవర్తిస్తే ఊరుకోనని హెచ్చరించారు. మంగళ వారం ప్రకాశం భవనం నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డిఆర్ఓ బి.చిన ఓబులేసుతో కలిసి మండలస్థాయి అధికారులతో రెవెన్యూ సంబంధిత అంశాలపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'కోరుకున్నచోటకు పోస్టింగ్ వచ్చింది కదా ఇక పరవాలేదులే అనుకుని ప్రజలతో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే సహించబోను' అన్నారు. సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో వస్తున్న ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని దిశానిర్దేశం చేశారు. 'మీకోసం' కార్యక్రమానికి వస్తున్న అర్జీలలో ఎక్కువగా రెవెన్యూ సంబంధిత అంశాలవే ఉంటున్నాయన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున జిల్లాలోని అధికార యంత్రాంగం కూడా అదే దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్న టాప్ – 10 అంశాలకు సంబంధించిన వివరాలను ఎల్లవేళలా అధికారులు తమ టేబుల్ పై ఉంచుకొని, వాటికి సంబంధించిన పురోగతిని నిరంతరం పరిశీలిస్తూ ఉండాలన్నారు. ప్రజలు ప్రస్తావించిన, మీడియాలో వస్తున్న సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గత వైసిపి పాలకులు రాష్ట్రంలో వైద్యరంగాన్ని భ్రష్టు పట్టించారు: ఎమ్మెల్యే కందుల



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మంగళ వారం రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర వైద్యరంగంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు ఉచిత వైద్యం అందించడానికి ఆరోగ్యశ్రీ పథకం వచ్చిందని ఈ ఆరోగ్య శ్రీ పథకాన్ని బలం బలోపేతం చేసిన ఏకైక వ్యక్తి తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రని ప్రపంచ బ్యాంకు సైతం రాష్ట్ర బడ్జెట్లో 6శాతం వైద్య రంగంపై ఖర్చు పెట్టాలని సూచించిందని కేంద్ర ప్రభుత్వం సైతం రాష్ట్ర బడ్జెట్లో 8శాతం వైద్యరంగంపై ఖర్చు పెట్టాలని సూచన చేసిందని కానీ గత వైసిపి ప్రభుత్వం పేదలకు వైద్యాన్ని అందించే వైద్య రంగంపై కేవలం 3.6% మాత్రమే ఖర్చు చేసిందని ఇంతకన్నా వైద్య రంగంపై వైసీపీ నిర్లక్ష్యం ఏమి కావాలని పేదలను వైద్య రంగానికి దూరం చేసిందని కానీ 2024లో అధికారంలోకి వచ్చిన మన ప్రభుత్వం ఒక సంవత్సరంలోనే వైద్యరంగంపై 6.9శాతం ఖర్చు చేశామని గత పాలకులు ఆరోగ్యశ్రీ పథకమునకు మూడు వేల కోట్ల బకాయిలు ఉన్నారని మన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2300కోట్ల బకాయిలు చెల్లించామని అన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలకు 8400 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసి నాబార్డుకు 13, 300 రుణం అప్లై చేశారని నాబాటు ధర దాదాపు 6500 కోట్లు రుణంగా పొందారని కానీ మెడికల్ కాలేజీల నిర్మాణానికి 1360 కోట్ల రూపాయల మాత్రమే ఖర్చు చేశారని మిగిలిన రుణం ఎక్కడికి పోయిందని అసెంబ్లీ సాక్షిగా గత వైసిపి ప్రభుత్వాన్ని నిలదీశారు. మార్కాపురం ప్రాంతంలో కూడా ఒక మెడికల్ కాలేజీ సాంక్షన్ అయ్యిందని గర్ల్ హాస్టల్ 80శాతం, బాయ్స్ హాస్టల్ 20శాతం మాత్రమే పూర్తయిందని అది చూసి వైసిపి నాయకులు వెయ్యి మందితో దండయాత్రగా మెడికల్ కాలేజీకి పోయారని తొలి ఏడాది విద్యార్థులకు కాలేజీలో తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేశారని కానీ నేషనల్ మెడికల్ కౌన్సిల్ వారు దాన్ని తిరస్కరించడం జరిగిందని అది కూడా వైసిపి నాయకులకు తెలవకపోవడం దురదృష్టకర మని అన్నారు. వచ్చే ఏడాది మార్కాపురంలో మెడికల్ కాలేజీలో అన్ని వసతులు కల్పించి తొలి ఏడాది తరగతులు ప్రారంభిస్తామని అన్నారు.



## క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలోని సీఎస్ సీడీఈ ఆధ్వర్యంలో స్మార్ట్‌ఇండియా ఇంటర్నల్ హ్యాక్‌థాన్ నిర్వహిం చారు. సోమవారం, మంగళవారం రెండు రోజులపాటు ఈ హ్యాకథాన్ జరిగింది. 167 టీమ్‌లు ఈ హ్యాక్ థాన్‌లో పాల్గొని తమ ప్రాజెక్ట్‌లను ప్రద ర్శించాయి. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ వెబ్ సైట్‌లో ఇచ్చిన వివిధ సమస్యలపై రిసెర్చ్ చేసి, వాటికి పరిష్కారం తెలుపుతూ వివిధ ప్రాజెక్ట్‌లను రూపొందిం చారు. క్విస్ కళాశాల విద్యార్థులు. విద్యార్థుల్లోని ప్రతిభను, వ్యవస్థాపక ఆలోచనలను ప్రదర్శించేందుకు ఇలాంటి హ్యాక్ థాన్‌లు శక్తివంతమైన వేదికను అందిస్తాయని, సృజనాత్మకతతో కొత్త కొత్త ఆవిష్కరణలు చేయాలనే ఆలోచనలను పెంపొందింపచేస్తాయని విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ లాంటి వేదికలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, జాతీయ స్థాయిలో రానించాలని ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి విద్యార్థులకు సూచించారు. ఇంటర్నల్ హ్యాక్ థాన్‌లో గెలుపొందిన 50 టీమ్ లను నేషనల్ లెవెల్ ఈవెంట్‌లో పోటీ పడతాయని, అక్కడ కూడా క్విస్ విద్యార్థులు తమ ప్రతిభను చూపిస్తారనే నమ్మకం ఉందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, సీఎస్ సీడీఈ డీన్ డాక్టర్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ ధరణి పర్యవేక్షించగా వివిధ విభాగాల హెచ్ వోడీలు జ్యూరి మెంబర్లుగా వ్యవహరించారు.

## యూరియా అందుబాటులో ఉంది
### కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్



సూర్య ప్రతినిధి బాపట్ల: బాపట్ల జిల్లాలో 171.600 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అవసరమైన రైతులు తీసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్‌కెలు, పిఏసిఎస్ కేంద్రాల 17 ద్వారా 289.205 మెట్రిక్ టన్నుల యూరియా ను 2385 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, 171.600 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలసిన విజయ్‌కుమార్, మలగా రమేష్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇటీవల ప్రకాశం జిల్లా ఎస్పీగా నూతన బాధ్యతలు చేపట్టిన వి. హర్షవర్ధన్ రాజును ఏపి మాల కార్పొరేషన్ ఛైర్మన్ డా. పెదపూడి విజయ్ కుమార్, ఒంగోలు జనసేన కార్పొరేటర్ మలగా రమేష్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం ఎస్పీ కార్యాల యంలో కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎస్పీతో ఇరువురు పలు విషయాలు మాట్లాడారు.

# నూతన ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలసిన జర్నలిస్టులు





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజును జర్నలిస్టులు మర్యాదపూర్వ కంగా కలిశారు. మంగళవారం స్థానిక ఎస్పి ఛాంబర్లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) జిల్లా కమిటీ నాయకులు ఎస్పీని ఘనంగా సత్కరించి పుష్పగుచ్చాలు ఇచ్చి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్న లిస్టులు మాట్లాడుతూ ఏవైనా సంఘటనలు జరిగి నప్పుడు పోలీసులు ఘటనా స్థలంలో లేకపోతే బాధితులకు న్యాయం జరగదన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలని, ప్రెస్ స్టిక్కర్ వేసుకొని తిరుగుతున్న ఇతరులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రకాశం జిల్లాలో ప్రెస్, పోలీస్ మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉంటుం దని, పోలీసులకు మీడియా ప్రతినిధులు సహకరి స్తారని తెలియజేశారు. స్పందించిన ఎస్పీ

### అభినందనలు తెలిపిన ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కమిటీ

వి.హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు తొలి ప్రాధాన్యం ఇస్తామ న్నారు. ఏదైనా పెద్ద సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులు స్పందిస్తారని, బాధితులకు న్యాయం చేసే వరకు కృషి చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని శాంతి భద్ర తల పరిరక్షణకు పాటుపడదామన్నారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామ న్నారు. తిరుపతి లో ఎస్పిగా పనిచేసిన సమయంలో జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు ఇచ్చామని, జిల్లాలో అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులందరికి త్వరలో గుర్తింపు కార్డులు అందజేస్తామన్నారు. ప్రెస్ స్టిక్కర్లు వేసుకొని తిరుగు తున్న ఇతరుల వాహనాలను కట్టడి చేస్తామని హామీ ఇచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లాలోని జర్నలిస్టులు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని ఎస్పి కోరారు. కార్యక్రమంలో మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు వి.నాగేశ్వరరావు, ఎపి డబ్ల్యుజెఎఫ్ మాజీఅధ్యక్షులు, సూర్య దినపత్రిక బ్రాంచ్ మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు వి.భక్తవత్సలం, కోశాధికారి వి.కోటయ్య, మీడియా ప్రచారకార్యదర్శి ఎల్.రాజు, పి9 మేనేజింగ్ డైరెక్టర్ పి.కిరణ్, టివి9స్టాఫ్ రిపోర్టర్ ఫైరోజ్ బేగ్, 10టివి స్టాఫ్,రిపోర్టర్ శంకర్, ఐన్యూస్ స్టాఫర్ సుధాకర్, ఆంధ్రప్రభ బ్రాంచ్ మేనేజర్ కారసాల అశోక్‌బాబు, బ్యూరో ఇన్చార్జి పి.విజయ భాస్కర్ రెడ్డి, స్టాఫర్ ఆర్వి రాజశేఖర్, ఫోటోగ్రాఫర్ ఏ.రాజశేఖర్, టివి99 స్టాఫర్–బొడ్డు శ్రీనివాసరావు, జర్నలిస్టులు పి.శ్రీనివాస్, ఎం.ప్రసాద్‌బాబు, బి.వెంకట్రావు, రాజశేఖర్, బాషా పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## పి4 పై గ్రామాలలో అవగాహన కలిగించాలి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: పి4 పై ప్రజలకు అవగాహన కలిగించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి. ఈశ్వరమ్మ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయము నందు పి4 పై సచివాలయ సిబ్బందికి మంగళవారం నిర్వహించిన శిక్షణ తరగతులో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పి4 కార్యక్రమమును ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, గ్రామాలలోఅవగాహన కలిగించాలని, ప్రాముఖ్యతను తెలియజేయడంలో సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎ.సురేష్ మాట్లాడుతూ పి4 వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతుందని, ప్రజల సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎం.పి.డి.వో జి.శ్రీదేవి మాస్టర్ ట్రైనర్ సి.ఎచ్ తిరుపతి బి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎఎన్ యంలు, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ లు, సర్వేయర్ అసిస్టెంట్స్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు

### – జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు హెచ్చరిక –



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలు, ప్రజా ప్రతినిధులపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా ఇష్టానుసారంగా ఇతరులపై నిరాధారమైన ఆరోపణలు చేయడం, వాట్సాప్ గ్రూపులు, ఇన్‌స్టాగ్రామ్ వంటివి వాడుకొని అసభ్యంగా వ్యాఖ్యానించడం పట్ల పోలీసులు తీవ్ర దృష్టి సారించారని తెలిపారు. మహిళలపై, ఇతరులపై కించపరిచే రీతిలో వ్యాఖ్యలు చేయడం, వ్యక్తిత్వ హననానికి పాల్పడడం, కులం-మతాల మధ్య విభేదాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టడం లాంటి చర్యలపై కఠిన చర్యలు తప్పవన్నారు. సోషల్ మీడియా వేదికలపై పోలీస్ శాఖ నిరంతర నిఘా పెట్టి వ్యవహరిస్తోందని ఎస్పీ తెలిపారు. సమాజాన్ని కలవరపెట్టేలా కాకుండా, వాస్తవాలను తెలుసుకున్న తర్వాతనే సోషల్ మీడియాలో ఏదైనా పోస్ట్ చేయాలని ప్రజలకు సూచించారు. యువత సోషల్ మీడియాను మంచి కోసమే వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.

## రెండో రోజు సెయింట్ థెరీసాలో నవదిన వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సెయింట్ థెరిసా చర్చిలో జరుగుతున్న నవదిన వేడుకల్లో రెండవ రోజు 'అబద్ధ సాక్ష్యము పలుకక ఉండుట' గురించి ముఖ్య అతిథిగా పాల్గొన రెవరెండ్ ఫాదర్ రాజారావు వ్యాఖ్య పరిచయ చేశారు. వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా సామాజికంగా ఒక వ్యక్తి అబద్ధపు మాటలు మాట్లాడుతూ చెడు పనులు చేస్తూ జీవించటం వలన ఆ వ్యక్తి యొక్క చెడు ప్రభావం కుటుంబం మీద సమాజం మీద ఉండటం వలన కలిగే నష్టాలు గురించి వివరించి దేవుని ప్రేమలో ఉండటం వలన మంచి జీవన విధానం తోటి వారి పట్ల ప్రేమ తద్వారా మంచి క్రైస్తవునిగా జీవించేటట్లు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ తెరిస్సా చర్చి ఫాదర్ డివిస్ పాల్, అసిస్టెంట్ ఫాదర్ హృదయ రాజ్, ఫాదర్ జయన్నమరియు ఈరోజు కొనియాడ పడుతున్న నీలంపాలంసంఘ పెద్దలు కసుకుర్తి కోటమ్మ ఆధ్వర్యంలో సెయింట్ తరీసా అమ్మవారిని కొనియాడారు. అనంతరం దివ్యబలి పూజ సమర్పించారు. కార్యక్రమంలో ఆర్సీఎం చర్చి ఫాదర్లు, కన్యకా స్త్రీలు, సంఘ పెద్దలు యువతీ యువకులు నగరంలోని క్రైస్తవులు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు నష్టాలు రాకుండా చూడాలి

**మొదటి పేజీ తరువాయి** శాఖల అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో వ్యవసాయానికి అనుకూలంగా ఉండి నిరుపయోగంగా ఉన్న భూమిని సాగులోకి తీసుకువచ్చేందుకు వ్యవసాయ దాని అనుబంధాల శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి దానికనుగుణంగా సమగ్ర ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉద్యాన పంటల అభివృద్ధికి మంచి అవకాశం ఉందని, ప్రోటెన్షియల్ ఏరియాను గుర్తించి ఉద్యాన పంటల అభివృద్ధిపై రైతులను ప్రోత్సహించేలా కార్యాచరణ ప్రణాళికలను తయారుచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ జెడి రవికుమార్, మత్స్య శాఖ జెడి శ్రీనివాసరావు, పకృతి వ్యవసాయ అధికారి సుభాషిని, మార్క్ఫెడ్ అధికారి శ్రీహరి, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసరావు, జిల్లా సెరికల్చర్ అధికారి సుజయ్, జిల్లా ఉద్యాన శాఖాధికారి గోపి చంద్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్‌తో అసాంఘిక కార్యకలాపాలకు చెక్

### జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు – ఇందిరమ్మ కాలనీలో డ్రోన్ కెమెరాతో పోలీసులు నిఘా





ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి జిల్లావ్యాప్తంగా డ్రోన్ల సహాయంతో నిఘా ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. ఒంగోలు టౌన్ పరిధిలో ఇందిరమ్మ కాలనీ పరిసర ప్రాంతాల లో అకతాయిల అల్లర్లు చేస్తున్నారని పోలీసు దృష్టికి వచ్చింది. దీంతో ఎస్పీ ఆదేశాలతో ఒంగోలు టౌన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ప్రత్యేక పోలీస్ బృందాలు, డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. అంతేకాకుండా పరిసర ప్రాంతాలలో పోలీసు అధికారులు, పోలీస్ ప్రత్యేక బృందాలు ప్రజలతో మమైకమయ్యారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని స్థానిక ప్రజలకు పోలీసులు తెలియచేశారు. సమాచారం ఇచ్చిన వారి విషయాలు గోప్యంగా ఉంచుతామని స్థానిక ప్రజలకు భరోసా ఇచ్చారు. అంతేకాకుండా అనుమానాస్పదంగా కనిపించిన యువకులను పోలీస్ సిబ్బంది ప్రశ్నించి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ కాలనీలో పరిసర ప్రాంతాలలో స్పెషల్ పార్టీ టీంలు జల్లెడ పట్టారు. హైవేలపై బైక్ రేసులు అరికట్టడం తోపాటు పేకాట స్థావరాలు, శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం వంటి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి వాటిని నియంత్రించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోలీసులు వెళ్లలేని ప్రదేశాలకు డ్రోన్లను పంపి అక్కడి పరిస్థితులను సమీక్షించే వీలుం టుందని ఎస్పీ పేర్కొన్నారు. ఒంగోలు నగరంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.

# ప్రజలను అప్రమత్తం చేయాలి

**మొదటి పేజీ తరువాయి** భట్టిప్రోలు, రేపల్లె, కొల్లూరు మండలాల పరిధిలోని గ్రామ సర్పంచు లతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వరదలు సంభవించిన సమయంలో ఆయా ప్రాంతాల ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు ప్రస్తుతం ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను సర్పంచ్‌లు వారి అనుభవాలను తెలియపరచాలని సూచించారు. భట్టిప్రోలు మండల పరిధిలోని సర్పంచులు పలువురు మాట్లాడుతూ 2009లో వెంకటరాజునగర్ దగ్గర కరకట్టకు గండి ఏర్పడిన ప్రాంతంలో కట్ట కుంగిందని ఆ కట్టను అభివృద్ధి పరచాలని తెలిపారు. అదేవిధంగా పెద్దపులివర్రు నుంచి దోనేపూడి వరకు కరకట్ట బలహీనంగా ఉందని ఆ కట్టను ఎత్తు పెంచి బలపరచాలని నీలా రమేష్, మేరుగ రంగారావు, పెదలంక సర్పంచ్‌లు తెలిపారు. వరదలు సంభవించిన అనంతరం రహదారులు అధ్వానంగా ఉన్నాయని,రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని పలువురు కోరారు. ఈ సందర్భంగా కొల్లూరు మండలం తోకలవాని పాలెం గ్రామ సర్పంచ్ టి.కృష్ణమోహన్ సమస్యలతో కూడిన వినతిపత్రం కలెక్టర్‌కు అందజేశారు. కృష్ణా బ్యారేజి నుండి మూడు లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదల కాగానే దోనేపూడి వద్ద ఉన్న చిన్న





రేవు చప్టా మీదకు వరద నీరు అధికంగా ప్రవహి స్తుందని, తోకలవానిపాలెం, పోతర్లంక, కిష్కింద పాలెం, తిప్పలకట్ట గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావడానికి బాగా ఇబ్బందులు పడుతు న్నారన్నారన్నారు. అలాగే దోనేపూడి హై స్కూల్ కు వచ్చే సుమారు 100మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే దోనేపూడి చిన్న రేవుపై హై-లెవెల్ వంతెన నిర్మించాలని కోరారు. గత వరదలకు పాడైపోయిన దోనేపూడి నుంచి తోకలవానిపాలెం వయా కృష్ణనగర్ మీదుగా తిప్పలకట్ట వెళ్లే సుమారు ఐదు కిలోమీటర్లు జిల్లా పరిషత్ రోడ్డు పాడైపోవడంతో వెంటనే నిర్మించాలని తెలిపారు. స్పందించిన కలెక్టర్ భట్టిప్రోలు సమావేశం ముగిసిన అనంతరం దోనేపూడి వద్ద ఉన్న చిన్న రేవు చప్టాను, జిల్లా పరిషత్ రోడ్డును పరిశీలించటం జరిగింది. లంక గ్రామాలలోని వాణిజ్య పంటలు దెబ్బతినకుండా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని భట్టిప్రోలు మండలం పెదలంక సర్పంచ్, పెదపులివర్రు సర్పంచ్ నీలా రమేష్ లు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు.ఈ సమావేశంలో రేపల్లె ఆర్డీవో ఎన్.రామలక్ష్మి, భట్టిప్రోలు, రేపల్లె, కొల్లూరు తహసీల్దార్లు మేకా శ్రీనివాసరావు, మోర్ల శ్రీనివాసరావు, బొల్లిపల్లి వెంకటేశ్వర్‌రావులు, ఎంపీడీవోలు, మూడు మండలాల సర్పంచులు, సర్వేయర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దాసరి మిను 25వ వర్ధంతి వేడుకలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆసియా చెస్ ఛాంపియన్, ప్రకాశం జిల్లా ధ్రువతార దాసరి మిను 25వ వర్ధంతి కార్యక్రమం ఒంగోల్లో సోమవారం ఘనంగా నిర్వహిం చారు. దాసరి మిను ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షులు దాసరి ధనుంజయ, రాణి కుమారి కుటుంబ సభ్యులు ఒంగోలు పివిఆర్ స్కూల్ వద్ద ఉన్న దాసరి మిను కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ మినూ మరణించి 25 ఏళ్ళు గడిచిందని ఆమె జ్ఞాపకాలను, సాధించిన విజయాలను గుర్తుచేసుకొని కొనియాడారు. మినుమన మధ్య లేకపోవడం దురదృష్టకరమన్నారు. అనంతరం మిను స్వగ్రామం టంగుటూరు మండలం కొణిజేడు గ్రామంలోని మిను ఘాట్ వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థులు గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దాసరి కోటేశ్వరరావు, పల్లవి, వంశీకృష్ణ, కోటయ్య, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యతో పాటు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

**మొదటి పేజీ తరువాయి** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్టులు, తల్లికి వందనం పథకాలు, విద్యాహక్కు చట్టం అమలవుతున్న తీరును వారు తెలియజేశారు. ఈ దిశగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ విద్యాధికారులు, ఏపీ ఈడబ్ల్యూఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ బాబు, సమగ్ర శిక్ష అభియాన్ అధికారులు, పలువురు ఎంఈఓలు పాల్గొన్నారు.

# భైరవకోనలో డిఎస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్ పూజలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో విజయదశమి ఉత్సవాలు సందర్భంగా రెండవరోజు మంగళవారం జరిగిన పూజా కార్యక్ర మంలో కనిగిరి డియస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి రానున్న రోజుల్లో వర్షాకాలం సీజన్ కాబట్టి జల పాతం ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉంటు ంది. ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని దేవస్థానం సిబ్బందికి సూచిం చారు. అనంతరం శ్రీత్రిముఖ దుర్గభర్గలేశ్వర స్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామిలను దర్శిం చుకున్న డియస్పీ అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఇఓ డి.వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసు ందరరాజు అధ్వర్యంలో అర్చకుల బృందం డియస్పీ కి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి దేవస్థానం పట్టువస్త్రాలు సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సంద ర్భంగా త్రిముఖదుర్గాదేవిని గాయత్రీదేవిగా అలంకరణ చేసి హోమాలు పూజలు నిర్వహి ంచి నైవేద్యం సమర్పించి హార తులు ఇచ్చారు. ఈ పూజా కార్యక్రమంలో డియస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ పాల్గొని పూజలు చేశారు. అదేవిధంగా దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు పర్యాటకులు అధికసంఖ్యలో భైరవకోన వస్తుంటారని ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నివసతులు ఏర్పాటు చేయాలని దేవస్థానం వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డియస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్, దేవస్థానం ఇఓ వంశీకృష్ణారెడ్డి, యస్ఐ యం.వెం కటేశ్వరనాయక్, అర్చకుల బృందం, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## గాయత్రీదేవి అలంకారంలో వల్లూరమ్మ

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామం నందు వెలసిన శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ వల్లూరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమార్చనలు అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణలు చేయటం జరిగినది. దేవి శరన్నవరాత్రులలో భాగంగా శ్రీ వల్లూరమ్మ అమ్మవారు రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో దర్శనం ఇవ్వడం జరిగినది. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



## స్మార్ట్ కార్డులు పంపిణీ

బల్లికురవ, మేజర్‌న్యూస్: నిత్యావసర సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టిందని టిడిపి యువ నాయకులు జూపల్లి శేషగిరిరావు అన్నారు. మంగళవారం మండలంలోని పాత మల్లాయపాలెం గ్రామంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు మేరకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్యూర్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డు వల్ల పౌర సరఫరాల వ్యవస్థలో పారదర్శకత తీసుకు రానున్నారన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం తో పాటు అభివృద్ధి పనులను కూడా చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అబ్బారెడ్డి హరి కృష్ణ, రేషన్ డీలర్ సారెద్దు ఏడుకొండలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి హాజరైన డైరెక్టర్ చివుకుల

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి సందర్భంగా మంగళవారంఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున కృషి చేసి మంచి పేరు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

## ఉచిత ఇసుక హామీని అమలు చేయాలి: సిఐటియు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం నందు ఎలక్షన్ డిటికి ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని, గిద్దలూరు సగిలేరు వాగులో ఎర్ర ఇసుక తీసుకుని ఎందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు భవన నిర్మాణాలకు ఉచిత ఇసుకలో అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, కానీ గిద్దలూరు ప్రాంతంలో ఉచిత ఇసుక అమలు కావటం లేదని కాంట్రాక్ట్ పద్ధతిలో ఇసుక ఇవ్వడంతో గత ప్రభుత్వ హయాంలో ఎంతైతే అమ్మారో అదే రేటు తన్ను 1200 రూపాయలు అమ్ముతు న్నారని అన్నారు. భవనాలు నిర్మించుకునేందుకు భవన యజమానులకు రవాణా ఖర్చు మాత్రమే తీసుకొని ఇసుకను ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె.నారాయణ, జే.ఆబెల్, డి.తామస్, సిహెచ్ రాంబాబు, డి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బయో రిసోర్స్ సెంటర్స్ చాలా కీలకమైనవి



బల్లికురవ, మేజర్‌న్యూస్: గ్రామాల్లో జీవ పదార్థాలు,కీటక నాశినులు,సేంద్రియ ఎరువులను జీవ ఉత్పత్తుల వనరుల కేంద్రాల(బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్) ద్వారా అందుబాటులోకి వచ్చాయని ప్రకృతి వ్యవసాయ విభాగం అడిషనల్ డిపి యం మోహన్ తెలిపారు. మంగళవారం ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో బల్లికురవ మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామంలో చల్లగుండ్ల నాగలక్ష్మి, బల్లికురవ గ్రామంలో జె.చిన్న ఆదియ్య ఏర్పాటు చేసిన ప్రకృతి వనరుల కేంద్రాలను పలువురు అధికా రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి ఏఓ శ్రీనివాస రావు మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల గురించి అలాగే ప్రకృతి వ్యవసా యం చేయడం వల్ల భూమికి, రైతులందరికీ కూడా కలిగే ప్రయోజ నాలు గురించి తెలియజేశారు. రైతుల ఒదరూ కూడా ఈ బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్‌ని సద్వినియోగం చేసుకొనవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో నక్కబొక్కలపాడు గ్రామ సర్పంచ్ డి.బుల్లిరామయ్య, గొట్టిపాటి లక్ష్మయ్య, శ్రీనిధి మేనేజర్ శ్రీనివాస రావు, ప్రకృతి వ్యవ సాయ విభాగం మాస్టర్ ట్రైనర్ శిరీష, ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జీలు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, రైతులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ



మార్టూరు, మేజర్‌న్యూస్: స్థానిక ఎఫర్ట్ ఆఫీసు నందు రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో రోటరీ మాజీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు, లక్ష్మీ పద్మావతి మనుమరాలు 'ఇషిర' పుట్టినరోజు సందర్భంగా వారి సహకా రంతో మార్టూరు మండలంలోని 10 గ్రామాల పారిశుద్ధ్య కార్మికులు 45 మందికి నూతన వస్త్రములు బహూకరించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రతే ధ్యేయంగా వారి సేవ అనిర్వచనీయమని వారి పట్ల సమా జం ఒక బాధ్యతతో ఉండాలని తెలియజేశారు. అందుకే తన వంతు సహాయం వారికి అందిం చాలన్న సదుద్దేశంతో 50 వేల రూపాయల ఖర్చుతో ఈ కార్యక్రమాన్ని కల్పించుకోవడం జరిగిందని చెప్పారు. రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, మాజీ అసిస్టెంట్ గవ ర్నర్ ఇంటూరి ఆంజనేయులు, రోటరీ సభ్యులు శానంపూడి లక్ష్మయ్య, గ్రామ నాయకులు ఉప్పల పాటి తిరుపతి రాజు మాట్లాడుతూ తాళ్లూరి సాంబశివరావు సమాజంలో అట్టడుగునున్న పేదవారిని ఎంచుకోవడం పేదవారి పట్ల వారి కున్న నిబద్ధతను చాటుతోందని అన్నారు. కార్య క్రమంలో రోటరీ మాజీ అధ్యక్షులు, సభ్యులు, స్నేహితులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## స్వామిత్వ సర్వేను తనిఖీ చేసిన డిపిఒ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు గ్రామపంచాయతీ లో జిల్లా పంచాయతీ అధికారి యం.వెంకటేశ్వరరావు స్వామిత్వ సర్వేపై గ్రౌండ్ ట్రూతింగ్, స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న వ్యక్తిగతీకరణ కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించారు. తదుపరి సంతనూ తలపాడులో సచివాలయం, పంచాయతీ సిబ్బంది చేపడుతున్న సామిత్వ సర్వే ను డిపిఒ వెంకటేశ్వరావు తనిఖీ చేశారు. సర్వే కార్యక్రమాన్ని సత్వరమే పూర్తి చేయాలని సిబ్బందిని డిపిఒ వెంకటేశ్వరరావు ఆదేశించారు. కార్యక్రమ ంలో సంతనూతలపాడు ఎంపీడీవో డీఎస్పీ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో ఇం చార్జ్ పి.రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గాయత్రీదేవిగా పోలేరమ్మ తల్లి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వెలిసి ఉన్న పోలేరమ్మ తల్లి దేవి శరన్నవరాతులలో రెండవ రోజు సందర్భంగా పోలేరమ్మ తల్లిని గాయత్రి దేవి అలంకరణలో రూపంలో దర్శనం ఇవ్వటం జరిగిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి వై బైరాగి చౌదరి తెలిపారు.



## గాయత్రీదేవి అలంకరణలో కామాక్షి అమ్మవారు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయదశమి పండుగ సందర్భంగా సిఎస్ పురంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు జరుగుతున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రెండవరోజు మంగళవారం శ్రీకామాక్షి అమ్మవారిని గాయత్రీదేవి అలంకరణ చేసి పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా దేవస్థానం ఉదయం దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో ఉభయదాతలచే అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి అలంకరణ చేసి పూజలు చేశారు. అనంతరం ప్రత్యేక హోమ పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి కర్పూరహారతులు సమర్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం కామాక్షి అమ్మవారిని గాయత్రీదేవి గా అలంకరణ చేసి విశేషపూజలు నిర్వహించారు. కార్యక్రమ ంలో దేవ స్థానం అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా గీతారాణి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల నూతన తహసిల్దార్‌గా జి.గీతా రాణి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. చీరాల ఎన్ఫోర్స్మెంట్ డీటీగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై వేటపాలెం తహ సీల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ఇప్పటివరకు ఇంచార్జ్ తాసిల్దారుగా పనిచేసిన చీరాల తహసిల్దార్ గోపికృష్ణ నుండి ఆమె మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు నేరుగా తెలియ చేసి పరిష్కరించుకోవాలని కోరారు.

## తెదేపా మండల స్థాయి సమీక్షా సమావేశం



అద్దంకి మేజర్ న్యూస్. అద్దంకి పట్టణంలోని పోతు రాజు కంటి వద్ద గల తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు మండల స్థాయి సమీక్ష సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో సంస్థాగత ఎన్నికలకు శ్రీకారం పలికారు. గ్రామస్థాయిలో పార్టీ పదవుల ప్రక్రియ పూర్తికాగా మండల, నియోజకవర్గ స్థాయిలో పదవులు భర్తీ చేసేందుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హతలను పరిశీలించి పదవుల కేటాయింపు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కరి పరమేష్, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు, ఏఎంసి డైరెక్టర్ చింతా వెంకటేశ్వర్ రెడ్డి తోపాటు మండలంలోని ఆయా గ్రామాల నేతలు కార్యకర్తలు ఉన్నారు.

# శ్రీహరిహర క్షేత్రంలో వైభవంగా శరన్నవరాత్రుల ఉత్సవాలు

**గాయత్రిదేవి అలంకారంలో దర్శన భాగ్యం కలిగించిన పార్వతి అమ్మవారు**

**హరిద్రాభిషేకం పూజలతో భక్తులను అనుగ్రహించిన వాసవి అమ్మ**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా రెండో రోజు మంగళవారం అమ్మవారు శ్రీ గాయత్రిదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, సతీమణి శిద్దా లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో శ్రీ వాసవి అమ్మవారికి పాంచామృత సుగంధ ద్రవ్యాల అభిషేకాలు నిర్వహించి తదుపరి అమ్మవారికి శ్రీ చక్రార్చన సాయంత్రం ఉభయదాతలతో కుంకుమ అర్చన, అర్యవైశ్య మహిళలచే సామూహిక శ్రీ లలితా సహస్ర నామ సోత్రం, పారాయణం, శ్రీ చక్రార్చన, నవావరణ పూజ, శ్రీ పార్వతీ సమేత నగేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకాలు, నైవేద్యం, మహాహారతి, తీర్థప్రసాదాల భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి విశేషంగా 108 కిలోల పసుపుతో అభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం అన్నపూర్ణ దేవి అలంకారం, ధాన్యాభిషేకం నిర్వహిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా పెద్దబాబు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, కొణిజేటి సువర్ణ, గాదంశెట్టి లక్ష్మి,చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మి, దాట్ల సువర్చల, ఏ.అరుణ, శిద్దా లక్ష్మి పద్మజ, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## నేడు ఎంపి మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి నేడు ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిది భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11 గంటలకు ఒంగోలులో దక్షిణ బైపాస్ రోడ్డులోని ఎస్‌జివిఎస్ కన్వెన్షన్ హాలులో జరుగు కాకునూరు అంకిరెడ్డి కుమార్తె నిశ్చితార్ధ వేడుకలో పాల్గొంటారు. 12 గంటలకు కొండపి నియోజకవర్గం, జరుగుమల్లి మండలంలోని చింతలపాలెం గ్రామంలో జరుగు మాజీ జిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బెల్లం సత్యనారాయణ సోదరుడు, కీ.శే బెల్లం చెంచురామానాయుడు దశదిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

## జిల్లా కలెక్టర్ రాజాబాబును కలిసిన షేక్ రియాజ్, కంది రవిశంకర్





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పి.రాజా బాబును మంగళవారం ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ఒడా) చైర్మన్ షేక్ రియాజ్, రవి శంకర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్, ఒంగోలు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చిట్టెం ప్రసాద్‌లు మర్యాదపూర్వంగా కలిశారు. కలెక్టర్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.













# సేంద్రియ ఎరువులనే పైరులకు వాడాలి: ప్రాజెక్ట్ మేనేజర్ సయ్యద్ హుస్సేన్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: సాగు చేస్తున్న పైరులకు రైతులు సేంద్రియ ఎరువులు వాడాలని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సయ్యద్ హుస్సేన్ చెప్పారు మండల పరిధిలోని చింతమోటు గ్రామములో ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రమును ప్రాజెక్టు మేనేజర్ హుస్సేన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ గాన ద్రవ జీవమృతం లాంటి కషాయాలను వినియోగించాలని రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించాలని చెప్పారు విష తుల్యం కానీ ఆహార పదార్థాలను పండించేందుకు సేంద్రీయ ఎరువులు వినియోగిం చాలని చెప్పారు యన్ యఫ్ ఏ వరదానం మాట్లాడు తూ అంత పంటలలో భాగంగా నవధాన్యాలు సాగువలన భూమి కప్పబడి ఉంటుంది సేంద్రీయ కర్బను పెరుగుతుందని ఇది పంటలకు మేలు చేస్తుందని చెప్పారు ఎం టి ప్రకాష్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాల గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు ఖర్చు తగ్గి ఆదాయం పొందవచ్చని రైతులకు తెలియజేశారు అలాగే ఇంటిదగ్గర పెరటి తోటలు పెంపకం ప్రాముఖ్యత కూడా తెలియజేశారు.రైతులకు ఈ రోజు నుండి పొలంలో వచ్చే చీడ పిడలకు కొట్టే రసాయనాల బదులు ప్రకృతి వ్యవసాయంలో వాడే కషాయాలు మొదలగునవి చింతమోటు గ్రామంలోని చందోలు సుశీల గారి బి.ఆర్.సి షాపు నందు అందుబాటులో ఉంటాయి కావున పరిసర ప్రాంత రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరు చుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డి యం యం టి లు ఈమని రాధికా,కనపర్తి సుధారాణి, ఫార్మర్ సైంటిస్ట్ లు భూక్యా వెంకటేశ్వర నాయక్, లంక రాజ్ కుమార్, బి ఆర్ సి శ్రీలక్ష్మి,జాన్ శ్రీ, ఐ సి ఆర్ పి లు పరిశ ప్రసన్న,చందోలు సుశీల,బీమరాజు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ నాయకులతో ఆర్డీవో సమీక్షా

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల తహసీల్దార్ కార్యాలయంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కొత్త ఓటర్ల చేర్పులు, చనిపోయిన ఓటర్ల తొలగింపు, పోలింగ్ బూతులు పెంచే విషయం, బూత్ లెవెల్ ఆఫీసర్స్ లేనిచోట్ల వారిని నియమించటం అలాగే రాజకీయ పార్టీలు తమ తమ బూత్ ఏజెంట్లని వెంటనే ఏర్పాటు చేసుకోవాలని, ఎన్నికలు జరిగే నాటికి అందరూ సమయత్వం కావాలని సూచించారు. అలాగే పోలింగ్ బూత్లు అదనంగా ఏర్పాటు చేసే విషయమై రాజకీయ పార్టీలు తమ తమ అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ, వేటపాలెం ఎమ్మార్వో గీతా వాణి, తెలుగుదేశం పార్టీ నుండి కీర్తి ప్రసాద్, జనసేన పార్టీ నుండి ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, సిపిఎం పార్టీ నుండి వసంతరావు, బీఎస్పీ పార్టీ నుండి భగత్ సింగ్, బిజెపి పార్టీ నుండి. పింజల భరణి రావు, వైయస్సార్సీపి పార్టీ నుండి గోశాల అశోక్ తదితరులు హాజరయ్యారు.

## డాక్టర్ పిచ్చయ్యకు పిఎం మోడీ విజన్ ఆఫ్ భారత్ అవార్డు ప్రదానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటి, యడవల్లి ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పోటీ పరీక్షలు వ్రాయడానికి అవసరమైన స్టడీ మెటీరియల్స్‌ను, అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం, ఆర్థిక సహకారాన్ని, మార్గదర్శకత్వాన్ని, మోటివేషనల్ స్పీచ్‌ను, కెరీర్ గైడెన్స్ తదితర అంశాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను తన సొంత నిధుల నుంచి ఖర్చు చేస్తూ స్వచ్ఛందంగా సేవ చేస్తున్నటువంటి యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులైన డాక్టర్ మొర్రి.పిచ్చయ్యకు పొద్దుటూరుకు చెందిన అంతర్జాతీయ గుర్తింపు పొందిన మనం ఫౌండేషన్ వారు ఆన్ లైన్ ద్వారా సోమవారం పి.యం.మోడీ విజన్ ఆఫ్ భారత్ అవార్డును ప్రదానం చేశారు. మనం సంస్థ వ్యవస్థాపకులు లాయర్ చక్రవర్తి మాట్లాడుతూ యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష రాసే మెలకువలు తెలుపుతూ అత్యధిక మార్కులు సాధించే విధంగా అవగాహన సదస్సు నిర్వహించడం, సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయని, వీరి సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డును ప్రదానం చేశామన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత పిచ్చయ్యను ఉద్యోగ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషి పలువురు అభినందనలు తెలిపారు.

## నరేంద్రమోడీకి పాలాభిషేకం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జియస్టి పన్నులు తగ్గించునందుకు కృతజ్ఞతగా మంగళవారం మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య సమక్షంలో మండల బిజెపి అధ్యక్షుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇండ్ల వెంకటసత్యం ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సామాన్యులపై ఆర్థికభారం పడకుండా వెసులుబాటు కల్పిస్తూ సుమారు 395 వస్తువులపై జిఎస్టీ వస్తుసేవల పన్నులు తగ్గించడం వలన ప్రజలు సంతోషంగా ఉన్నారని దేశాభివృద్ధి ప్రజాసంక్షేమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపి మండల బిజెపి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కొండిశెట్టి వెంకటరమణయ్య, ఇండ్ల వెంకటసత్యం, వార్డు మెంబర్ ఇండ్ల ధనలక్ష్మి, జాజం చినసుబ్బయ్య, మాదినేని లక్ష్మణ్, సాదు వెంకటేశ్వర్లు, పాశం రామకృష్ణ, కె.వి.సుబ్బారావు, పి.చెన్నయ్య, రాయుడు, మల్లికార్జున, ఆర్.నారాయణ, చౌడయ్య, విజయమ్మ, కుమారి, తిరుమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత సైడు కాలువలు నిర్మించాలి



బల్లికురవ, మేజర్‌న్యూస్: సైడ్ కాలువలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బల్లికురవ నాలుగు రోడ్ల ప్రజలు చిరు వ్యాపారస్తులు తాత్కాలికంగా సైడ్ కాలవలువ వలన ఉపయోగం లేదంటున్నారు. గత వారం నుంచి కురుస్తున్న వర్షానికి కారణంగా బల్లికురవ నాలుగు కూడళ్లో ఉన్న తాసిల్దార్ కార్యాలయ ఆవరణ మొత్తం నీటి మునిగింది. దీనికి కారణం నాలుకోడలలో సైడ్ కాలువలు లేకపోవడం వల్ల సుమారు 50 సంవత్సరాలు పైనుంచి చిరు వ్యాపారులు ఈ నాలుగు కోడలు వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటు టన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం వైసీపీ పాలనలో బాచిన కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ పేరుతో ఉన్న షాపులను దుర్మార్గంగా కూల్చివేసి చిరు వ్యాపారులను రోడ్డుపాలు చేశారు.మళ్ళీ కొద్దిగా ఏర్పరచుకొని మళ్ళీ వ్యాపారం జరుపుకుంటూంగా వారం రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా తాసిల్దార్ కార్యాలయంలో నీరు చేరడంతో తాసిల్దార్ ఆదేశాలు మేరకు తాత్కాలికంగా సైడ్ కాలవలు తీశారు. నాలుకూడళ్లలో సిసి రోడ్లు వేసి ఇన్నేళ్లు గడుస్తున్నా ప్రభుత్వాలు మారుతున్న సైడ్ కాలువలు కట్టే ఊసే లేదు.దీంతో చిరు వ్యాపారులు సైడ్ కాలువలు పేరుతో మళ్లీ ఎప్పుడు షాపులు కూల్చివేస్తారా ఎప్పుడు మళ్ళీ కుటుంబాలు రోడ్డున పడతాయని భయం భయంగా జీవిస్తున్నారు. ఇప్పటికైనా నాయకులు అధికారులు స్పందించి నాలుగు కూడలిలో సైడ్ కాలువలు నిర్మించి చిరు వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చేయాలని వారు కోరుకుంటున్నారు.

## మణికేశ్వరంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



అద్దంకి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని మణికేశ్వరం గ్రామంలో నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా స్థానిక నేతలు ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ స్మార్ట్ కార్డులు పారదర్శకతతో కూడిన సరఫరా వ్యవస్థను అందిస్తాయని. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రేషన్ సదుపాయాలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ తో పాటు తెదేపా నేతలు బడావలి, ఆదినారాయణ, మాధ్యూస్, బలరామిరెడ్డి, ప్రసాద్, రత్నం, ఆంజనేయులు, ఫకీర్, అనీల్, ప్రకాష్, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.



## పొలం పిలుస్తుందిలో రైతులకు సూచనలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్క రైతు మీయొక్క పొలం ఈ పంట పరిధిలోకి రావాలని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని అడవులదీవి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం రైతులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. మరియు యూరియా ఎక్కువగా వాడటం వలన పురుగులు, తెగుళ్లు, ఎక్కువ వచ్చి దిగుబడులు తగ్గుతుందన్నారు. ఈ పంట నమోదు వలన కలుగు ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## నాలుగోవార్డ్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పురపాలక సంఘం పరిధిలోని నాలుగో వార్డ్ లో ప్రభుత్వ నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. కౌన్సిలర్ మాగులూరు తిరుపతమ్మ సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుతో రేషన్ పంపిణీలో పారదర్శకత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మాగులూరి గోపాలకృష్ణ, సచివాలయ సిబ్బంది అశోక్, సుధారాణి, లబ్ధిదారులు మల్లి, గీతా, మరియమ్మ, తదితరులు ఉన్నారు.




## మీర్జాపేట, కారుమనిపల్లిలో 'పొలం పిలుస్తుంది'

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. పంటలు సాగు చేసే పొలాలను, రైతులు పంటవేయకుండా బీడుగా ఉంచుకున్న ప్రతి సర్వే నెంబర్‌ను గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. మినుములు 30శాతం సబ్సిడీపై అన్ని రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. అనంతరం వరి పంట పొలాలని సందర్శించి తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ప్రసాద్, ఏఈఓ దేవేంద్ర గౌడ్, విఎఎ గణేష్, రైతులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు: సిఐ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: సోషల్ మీడియా వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ వారి కుటుంబ సభ్యులపై మార్ఫింగ్ ఫోటోలు పెట్టి అనుచిత వ్యాఖ్యలు చేసిన ముద్దాయిని అదుపులోనీకి తీసుకున్నట్లు వేమూరు సిఐ వీరాంజనేయులు తెలియజేశారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ ,నారా భువనేశ్వరి బ్రాహ్మనీ లపై హెరిటేజ్ కు సంబంధించిన పాలపై అనుచిత వ్యాఖ్యలతో కూడిన మార్ఫింగ్ ఫోటోలు పెట్టిన ఘటనపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ముద్దాయి అనంతపూర్ జిల్లాకు చెందిన యు సంజీవరెడ్డిని మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు సీఐ వివరించారు.సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వివరించారు.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## వెలుగు కార్యాలయంలో మహిళా సమైక్య సమావేశం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని వెలుగు కార్యాలయంలో నిర్వహించిన మండల మహిళా సమాఖ్య సమావేశం కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ లవన్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మండలంలో జరుగుతున్న మొబైల్ బుక్ కీపింగ్, శ్రీనిధి రుణాలు వాటి ఉన్నతి, సామాజిక పెట్టుబడి నిధి రుణాలు, బ్యాంకు రుణాలు వాటి రికవరీల గురించి సమావేశంలో ఆయన చర్చించడం జరిగింది. బ్యాంకు రుణాలు తీసుకున్న వారిలో రికవరీ తక్కువగా ఉన్న గ్రామ సంఘాల రికవరీని వచ్చే నెలలోపు పూర్తిగా వసూలు చేయాలని ఆదేశించారు. అలాగే ప్రస్తుతం ఆన్లైన్ వర్క్ కు సంబంధించి స్టార్ట్ అప్ డేటా, విపిఆర్‌పిల గురించి కూడా చర్చించడం జరిగిందన్నారు. కార్యక్రమానికి సమాఖ్య అధ్యక్షురాలు సీతారావమ్మ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో చీరాల నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డిపిఎంపి సునీత, డిపిఎం కె.రవి కుమార్, ఏపీఎం అంజిబాబు, సిసిలు చిన్నారావు, విజయలక్ష్మి, అనురాధ, మండలంలోని అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు, వివో ఏలు పాల్గొనడం జరిగింది.




## మొక్క ఎదుగుదలకు జీవన ఎరువులు

నగరం, మేజర్‌న్యూస్: జీవన ఎరువులైన పాస్ఫో బ్యాక్టీరియా ఇనాక్యులెంట్ (పిఎస్‌బి), పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా (కెఆర్‌బి) ద్రవ రూప జీవన ఎరువులు పశువుల ఎరువు లేదా సేంద్రియ ఎరువుతో కలిపి మొక్క నాటిన వారం రోజుల్లోపు చల్లుకోవాలని, ఒక లీటరు ద్రవం రెండు ఎకరాలకు ఉపయోగించుకోవచ్చని మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బోరమాదిగపల్లి రైతు సేవ కేంద్రం వద్ద గుంటూరు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ), వ్యవసాయ శాఖ సంయుక్తంగా వరి పంటలో సమర్థవంతమైన ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఓ రమేష్‌బాబు మాట్లాడుతూ పొటాషి యం రిలీజింగ్ బ్యాక్టీరియా భూమిలోని లభ్యంకాని పొటాషియంను కరిగించి మొక్కకు అందిస్తుందని, మొక్క ఎదుగుదలకు అవసరమైన హార్మోన్ అందిస్తుం దన్నారు. కార్యక్రమంలో మన గ్రోమోర్ మేనేజరు ఎస్. కిషోర్, బెల్లంవారిపాలెం సర్పంచ్ పి. శివరాంబాబు, టీడీపీ నాయకులు పమిడిపాముల వీరయ్య, కారంకి సుబ్బారావు, వ్యవసాయ, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## పంటలకు డ్రోన్ వినియోగంపై అవగాహన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పంటలలో డ్రోన్ ద్వారా మందులు పిచికారీ చేసే విధానంపై ఆత్మ సౌజన్యంతో మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు అధ్వర్యంలో మంగళవారం మండలంలోని పెదగోగులపల్లె, కె.అగ్రహారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ డ్రోన్ ద్వారా మందులను పిచికారీ చేయడం వలన రసాయనాలు పంటలపై అధిక ప్రభావం చూపించి తెగుళ్లు నివారించి అధిక దిగుబడి సాధించడానికి ఉపయోగపడుతుందని అదేవిధంగా రైతులకు డ్రోన్ ద్వారా పిచికారీ సులభతరంగా ఉండి వేగవంతంగా పిచికారీ చేయవచ్చునని డ్రోన్ల ద్వారా నానోయూరియా, నానోడిఎపి, లిక్విడ్ రసాయనాలు స్ప్రే చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో మధుబాబు, ఆత్మ బిటియం సురేఖ, ఏఇ ఓ.శ్రీనివాసులు, వ్యవసాయ సహాయకులు షేక్ జిలాని, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# దొనకొండలో పరిశ్రమలు ఎప్పుడు నిర్మిస్తారు?

దొనకొండ, మేజర్‌న్యూస్: దొనకొండ ప్రాంతాన్ని పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తామన్న మాట నీటి మూటగానే మిగిలిందని రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు అన్నారు మంగళ వారం దొనకొండ పారిశ్రామిక కారిడార్ ప్రాంతంలో ఆ సంఘాల బృందం పర్యటించింది ఈ సందర్భంగా రైతు వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శిలు పమిడి వెంకటరావు కంకణాల ఆంజనేయులు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంలో దొనకొండ రాజధానిగా ఏర్పడుతుందని తద్వారా వెనకబడిన ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి లభిస్తుందని అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశించారని 2014లో నాటి ప్రభుత్వం దొనకొండలో రాజధాని అనే విషయాన్ని విస్మరించిందని అన్నారు. 2015 లో మండలంలోని 21 గ్రామాల పరిధిలో 25,062.84 ఎకరాలు సేకరించి దొనకొండ మెగా ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించి ప్రజలకు ఆశలు కల్పించారు 2018 లో 4 గ్రామాలకు చెందిన




2395.98 ఎకరాలు సేకరించి ఏపీఐఐసీకి అప్పగించారు అందులో 941.92 ఎకరాలలో రోడ్డు సైడ్ కాలువలు విద్యుత్తు నిర్మాణం చేసి ప్లాట్లు డివైడ్ చేశారని ఇప్పటికీ పదేళ్లు గడుస్తున్నా ఒక్కటంటే ఒక్క పరిశ్రమ కూడా రాలేదని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పట్ల పాలకుల చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు గత ప్రభుత్వ కాలంలో కారిడారు మాట మర్చిపోయారన్నారు. ప్రస్తుతం ఏపీఐఐసీ అభివృద్ధి చేసిన ప్రాంతం సైడ్ కాలువలు ధ్వంసం అయిపోయి, కంప చెట్ల గుట్టలు, పుట్టలతో నిండి ఉందని, యంయస్‌యంఇ పార్క్ అనే పేరుతో ఉన్న బోర్డు కూడా తప్పు పట్టిపోతున్నదని అన్నారు పాలకుల నిర్లక్ష్యంతోపాటు ప్రజాధనం దుర్వినియోగం ఇక్కడ స్పష్టంగా కనబడుతుందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షల నెరవేర్చే విధంగా పరిశ్రమలు తీసుకు రావాలన్నారు ప్రజలకు ఉపాధి కల్పించాలని కోరారు. రుద్రసముద్రం గ్రామం పరిధిలో సోలార్ విద్యుత్ ప్లాంటుకు భూమి కేటాఇస్తున్నట్లు అధికారుల తెలిపారు. ఆ ప్రాంతంలో పశువుల పోరంబోకు భూమిని మినహాయించి సాగుకు యోగ్యం కాని వేలాది ఎకరాల భూమిని సోలార్ ప్లాంట్‌కు తీసుకోవడం మంచిదని ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుమ్మా బాలనాగయ్య, సిఐటియు దొనకొండ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కుందుర్తి చిన్న నరసింహులు, కె.రామయ్య పాల్గొన్నారు.

## రహదారి మరమ్మతులు పరిశీలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలోని డిజిపేట రహదారి వెల్లేమార్గంలో బెల్లంకొండ కళాశాల సమీపంలో ఇటీవల వర్షాలకు రహదారి పూర్తి గుంతలు ఏర్పడి దెబ్బతినడంతో ప్రజలకు వాహనదారులు ఇబ్బందులు పడుతుండటంతో మంగళవారం టిడిపి నాయకులు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా సన్నకంకర పౌడర్ తోలించి జెసిబితో చదును చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుచేస్తూ ప్రజలకు అవసరమైన మౌళికవసతులు కల్పించడానికి కృషిచేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, పిఏసియస్ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకటరెడ్డి, నాయకులు బత్తుల వెంకటాద్రి, రేనాటి వెంకటేశ్వర్లు (ఆర్.వి), కోనంగి వెంకటకొండయ్య, రుసుం షాన్, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన




బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలం లోని వేదులపల్లి గ్రామంలో మంగళవారం ఈగల్ టీం మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రజలలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం సమాజంలో మత్తు పదార్థాలు గంజాయికు బానిసైనా యువకులకు మరియు ప్రజలలో అవగాహన కల్పిస్తూ డ్రగ్స్ బానిసలు అవుతున్న యువకులకు అవగాహన కల్పించాలి అనే నిర్ణయంపై బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు ప్రజల్లోకి వెళ్లడం జరిగిందని చెప్పారు. యువకులు డ్రగ్స్ అలవాటు పడి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారు చదువుకునే వయసులో డ్రగ్స్ ఎడిట్ అయ్యి గంజాయి, అనేక రకాలైన మత్తు పదార్థాలకు బానిసలు అవుతూ తమ నిండు జీవితాన్ని పాడు చేసుకుంటున్నారానే అనే కోణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం, ఎక్స్చేంజ్ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు.



## నర్సాయిపాలెంలో ఎక్సైజ్ శాఖ పోలీసులు దాడులు

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలం నర్సయపాలెం గ్రామంలో బెల్టు షాపులు, నాటు సారా వినియోగం జరుగుతుందని అందిన సమాచారం మేరకు ఎక్స్చేస్ ఇన్స్పెక్టర్ గీతిక ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నరానే రాబడి సమాచారంతో దాడులు జరిపామన్నారు. ప్రస్తుతం గ్రామంలో ఎలాంటి బెల్ట్ షాపులు కానీ నాటు సారా గాని ఎక్సైజ్ నేరముగాని లేవని తెలిపారు. గ్రామంలో ఎక్సైజ్ నేరాలకు పాల్పడితే గ్రామస్తులు 9440902478, 9000393199 ఈ నెంబర్లకు తెలపాలన్నారు.



## ఆర్డీవోకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఆర్డీఓ గ్లోరియా పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో అధికారులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాపట్ల తహసిల్దార్,కర్లపాలెం తహసిల్దార్, పిట్లవానిపాలెం తహసిల్దార్. అదేవిధంగా కలెక్టరేట్ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్, జిల్లా ప్రెస్ క్లబ్ పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## మతిస్థిమితం లేని మహిళను కుటుంబ సభ్యులకు అప్పగింత

కొల్లూరు, మేజర్‌న్యూస్: మతిస్థిమితం సరిగా లేని మహిళను తమ కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు కొల్లూరు ఎస్‌ఐ అమర వర్ధన్ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాలు మేరకు, మండలంలోని ఈపూరులో మతిస్థిమితం లేని ఓ మహిళ సంచరి స్తూ ఉండటంతో గ్రామస్తులు తమకు సమా చారం ఇచ్చారన్నారు. ఘటన స్థలానికి చేరుకుని ఆమెను పోలీస్ స్టేషన్ కు తరలించమన్నారు. ఆమెను విచారించగా ఆమె పేరు అమీనా అని, అచ్చంపేట ప్రాంతమని తెలిపింది. సుమారు 10 రోజుల క్రితం గుంటూరుకు చికిత్స కోసం తీసుకు వచ్చిన సమ యంలో కుటుంబ సభ్యుల నుంచి తప్పించు కుని తిరుగుతున్నదని తెలుసుకున్నారు. సాంకేతిక పరి జ్ఞానంతో ఆమె అడ్రస్ ను కనిపెట్టి బంధువులకు సమాచారం ఇచ్చామన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు మహిళను అప్పగించారని ఎస్‌ఐ తెలిపారు.



# పి4ను విజయవంతం చేయండి: ఎంపిడివో చెన్నారావు

కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం పేదరిక నిర్మూలన లక్ష్యంగా పి ఫోర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పేదల సామాజిక స్థితిగతులను మార్చడానికి కృషి చేస్తున్నందున ప్రభుత్వ సిబ్బందిగా ఉన్న ప్రతి ఒక్కరూ కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలని మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో జేసీహెచ్ చెన్నారావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలో ఉన్న అట్టడుగు 20శాతం ప్రజలను, ధనవంతులలో ఉన్న టాప్ టెన్ ప్రజలతో అనుసంధానం చేస్తూ ప్రభుత్వం తలపెట్టిన బంగారు కుటుంబాలకు మార్గదర్శకులుగా వారిని ఏర్పాటు చేసి, సరైన విధంగా సర్వే నిర్వహించి ఏ కుటుంబానికి ఏ అవసరాలు ఉన్నాయో, వారి




సామాజిక స్థితిగతులను మార్చడానికి ఎటువంటి చర్యలు చేపట్టాలో, ప్రభుత్వం జిల్లా కేంద్రంలో ప్రతి మండలం నుంచి ఇద్దరిని శిక్షకులను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. అందులో భాగంగానే మండల కేంద్రంలో సచివాలయ సిబ్బందిని రెండు విభాగాలుగా చేసి మొదటి రోజు కొంతమందికి, రెండో రోజు కొంతమందికి శిక్షణను ఇచ్చి పి ఫోర్ ద్వారా ప్రభుత్వమేదైతే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకున్నదో ఆ లక్ష్యాన్ని చేరుకునే దిశగా శిక్షణలో నేర్చుకున్న అంశాలను జాగ్రత్తగా అమలు చేస్తూ, కార్యక్రమ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలియజేశారు. అనంతరం శిక్షకులు పి4 అసెస్మెంట్ ఎలా చేపట్టాలి ఏ విధమైన చర్యలు తీసుకోవాలి ఏ విధంగా కుటుంబాలను కలపాలి పై విషయాలపై టీవీ స్క్రీన్ పై వివరిస్తూ శిక్షణను ఇవ్వడం జరిగింది. పంచాయతీరాజ్ ఏఈ వీరయ్య, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ కార్యదర్శిలు, మహిళా పోలీసులు, విలేజ్ సర్వేయర్లు, విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్లు, ఎనిమల్ హస్బెండరి అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## స్వఛాంధ్ర స్వర్ణాంధ్రలో ఎస్ఐ నాగరాజు

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిచర్ల గ్రామంలో గల అచ్చమాంబ దేవాలయంలో ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం నాడు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, స్థానిక సీఐ రామకోటయ్య ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ స్థావరాలను గుర్తించే క్రమంలో భాగంగా రెడ్డి చర్ల గ్రామంలో పరిశీలిస్తున్నప్పుడు అచ్చమాంబ దేవాలయంలో అపరిశుభ్రంగా ఉన్న పరిస్థితిని చూసిన ఎస్ఐ నాగరాజు స్థానిక ప్రజలు సిబ్బందితో కలిసి, ఆలయ ప్రాంగణాన్ని, ఆలయ పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానికంగా గ్రామాలలో ఉన్న దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత స్థానిక ప్రజలదేనని,గ్రామంలో ఉన్న దేవాల యాలు కార్యాలయాలు చెత్తాచెదారంతో నిండి ఉన్నట్లయితే గ్రామంలో ప్రజలు నివసిస్తున్న, శుభ్రం చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నట్లయితే గ్రామానికి చెడ్డ పేరు వస్తుందని, కావున దేవాలయాలు కార్యాలయాలు శుభ్రంగా ఉం చుకోవడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకుండా తగిన సూచనలు సలహాలను ఇస్తూ, ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని ఆయన తెలియజేశారు.



## నాటక రంగంలో నరసింహారావుది చెరగని ముద్ర

బాపట్ల, టౌన్‌న్యూస్: పట్టణంలో స్థానం నరసింహా రావు 123వ జయంతిని ఫోరం ఫర్ బెటర్ ఆధ్వర్యంలో ఎస్ఎంజి జూనియర్ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ దుర్గాప్రసాదరావు, ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, అధ్యాపకులు సత్యప్రసాద్, సుమతి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఫోరం కార్యదర్శులు డాక్టర్ పిసి సాయిబాబు మాట్లాడుతూ స్త్రీ పాత్రల పోషణలు స్థానం నరసింహారావుకు అగ్రదేమైన స్థానం, ఆయన ప్రతిభా పాటవాలు అద్భుతమన్నారు.నాలుగు దశాబ్దాల పాటు తెలుగు నాటక రంగాన్ని అద్వితీయంగా పోషించారన్నారు.మొట్టమొదటి పద్మ శ్రీ పురస్కారాన్ని అందుకున్న తొలి తెలుగు వ్యక్తిగా ఆయన గొప్ప చిత్రకారుడు నిలిచిపోతారని గుర్తు చేశారు. కార్యక్రమంలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గంగవరం రోడ్డు సమస్యపై గ్రామస్తుల ఆగ్రహం





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలం లోని గంగవరం గ్రామమునకు వెళ్ళే రోడ్డు గుం తల మయం కావడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ఈ రోడ్డు పరిస్థితి మారకపోవడంతో గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి తమ అసంతృప్తిని వ్యక్తపరిచారు. గ్రామం ఏర్పడిన రోజు నుంచి ఇప్పటివరకు అనేకమంది ఎమ్మెల్యేలు, మంత్రు లు మారినా గంగవరం రోడ్డు తలరాత మాత్రం మారలేదని వారు ఆరోపించారు. రెండు సార్లు ఈ గ్రామం నుంచి ఎంపీపీలు గెలిచి పదవులు చేపట్టినా రోడ్డు సమస్య పరిష్కారం కాలేదని ప్రజలు వాపోయారు. 2019 ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు 1 కోటి 85 లక్షలతో రోడ్డు వేస్తానని రోడ్డుకు శంకుస్థాపన చేసి శిలాఫలకం అయితే వేయిం చాడు కానీ తర్వాత పట్టించుకున్న పాపాన పోలేదు. 2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిచిన తరువాత ఈ రోడ్డు విషయమై ఎన్నోసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్న నాథుడు లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం గంగవరం గ్రామ సమస్యను శాశ్వత పరి ష్కారం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబా బును, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కోరారు. ఒకవేళ ఈ రోడ్డు సమస్య గాని మిగిలిపోతే మరి కొద్ది రోజులలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ నాయకుడినీ గ్రామంలోకి అనుమతించము' అని గ్రామస్తులు స్పష్టం చేశారు. రాజకీయాల కంటే ప్రజల సమస్యల పరిష్కారమే ముఖ్యమని వారు హెచ్చరించారు.



## విద్యార్థులకు వైద్య పరీక్షలు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పర్సంటేజ్, బ్లడ్ గ్రూప్ టెస్ట్‌లు నిర్వహించారు. డాక్టర్ బి.నితిన్ కుమార్, డాక్టర్ బి.మౌని కలు విద్యార్థులకు ఆరోగ్య సలహాలు అందజేశారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ డి.వెంకయ్య చౌదరి,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ ఐ.హరిత, పి.సుధారాణి, ఎం.అన్నపూర్ణ, ఏ.త్రివేణి, పి.రీగన్, ఎస్.హరికృష్ణ, బి.సూర్య, ఏ.భారతి, జె.శాంతకుమారి పాల్గొన్నారు.కార్యక్రమాన్ని జాతీయ సేవా విభాగం అధికారులు కే. కృష్ణకు మారి, జి. కళ్యాణి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. ఈ కార్యక్రమం బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వార్డుల్లో పర్యటించిన కమిషనర్ రఘునాథరెడ్డి

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాన రోడ్ల వెంబడి చెత్త తొలగింపును దగ్గరుండి పరిశీలించి పట్టణ పరిధిలో ప్రధాన వీధుల నందు అంతర్గత వీధుల నుంచి చెత్త నిల్వలు లేకుండా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. పాత బస్టాండ్ సులభ్ కాంప్లెక్స్ దగ్గర అపరిశుభ్రంగా ఉన్న ప్రధా న డంపింగ్ పాయింట్‌ను దగ్గరుండి శుభ్రం చేయి ంచారు. పాదాచారులకు, వాహన రాకపోక లకు ఎవరికి ఇబ్బందులు కలగకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలని సూచించారు. కొట్రా వారి బజారు నందు డ్రైనేజీ పూడిక తీత పనులను దగ్గరుండి పరిశీలించారు. దోమల లార్వా డ్రైనేజీలు నందు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ ఉంచాలని శానిటరీ ఇన్స్పెక్టర్లకు సూచించారు. అనంతరం 11వ వార్డు ఇందిరానగర్ ను ఆయన సందర్శిం చారు. అకాల వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతమై నందున రోడ్లమీద నీరు నిలిచి ఉండడం వలన అప్పటికప్పుడే మునిసిపల్ ఇంజనీర్ వారిని పిలిపి ంచి మోటార్లు ఏర్పాటు చేయించి నీటి తరలింపును దగ్గరుండి పర్యవేక్షించారు. నీరు నిల్వ ఉన్నచోట



యాంటీ లార్వాల్ పిచికారి చేయాలని ఆదేశించారు. పర్యటనలో వారి వెంట డిప్యూటీ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ ఎస్ఎస్ఆర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సి. హెచ్ కరుణ, పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## రెండవ రోజు సాయిబాబా ఆరాధన ఉత్సవాలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా దేవ స్థానం నందు 107 వ ఆరాధన ఉత్సవములు. ఈరోజు రెండవ రోజు ఉత్సవాల్లో భాగంగా శ్రీ బాబా వారికి గంధభిషేకం నిర్వహి ంచడం జరిగింది.ఈరోజు పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంప తులు తూనుగుంట్ల గంగాధర్ శ్రీవాణిలు,తూనుగుంట్ల హ్యాం డ్లూమ్స్ వారు,తూనుగుంట్ల వంశీకృష్ణ గౌతమి దంపతులు, వసంత దంపతులు, మద్దుల



మహా వెంకటేశ్వరరావు అనురాధ దంపతులు. పూజా కార్యక్రమాలను దేవస్థాన ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మురికిపూడి దుర్గాప్రసాద్ శర్మ నిర్వహించారు. కార్యక్రమాలన్నీ దేవస్థాన దేవస్థాన అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి మెంటా సాంబశివరావు,కోశాధికారి బూర్లె కిరణ్ కుమార్,చన్నగిరి పాపారావు, జవ్వాది వెంకటేశ్వరరావు,బుర్లే చంద్రశేఖర్, కొర్నిపాటి వెంకటేశ్వరరావు తదితరులు పరిరక్షించారు.

# పిపిపి విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం సరైనది కాదు: అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో 10 మెడికల్ కాలేజీల నిర్మాణం,నిర్వహణ పిపిపి విధానంలో చేపట్టడం సరికాదని,వైద్య విద్యార్థులకు,పేద రోగులకు ఈ నిర్ణయం వల్ల తీరని అన్యాయం జరుగుతుందని దానికి వ్యతిరేకంగా ఈ నెల మార్కాపురం వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో 19న నిరసన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై స్థానిక శాసనసభ్యులు నారాయణ రెడ్డి ఈ నెల 21న మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలకు దీటుగా సమాధానం ఇస్తూ వైఎస్సార్సీపీ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మంగళవారం సాయంత్రం జవహర్ నగర్ కాలనీలోని వైయస్సార్సీపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్నా




రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలనే సదాశయంతో 17 మెడికల్ కాలేజీలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టి 2023నాటికి మూడు కాలేజీలను ప్రారంభించిందన్నారు. గత ఏడాదికి పూర్తయిన మరో రెండు కాలేజీలను నిర్వహించలేక ,అశక్తతను ప్రకటిస్తూ చేతులెత్తేసిన కూటమి ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి అప్పగించిందన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మీడియా సమావేశంలో అధికారం ఉందనే అహంభావంతో ప్రత్యర్థి పార్టీవారిని 'వాడు, వీడు'అంటూ సభ్యత లేని మాటలతో విమర్శించడం పట్ల రాంబాబు తీవ్రంగా స్పందించారు.మీడియా,ప్రజల సమక్షంలో జరిగే చర్చల్లోనే నిజానిజాలు తెలుతాయని, ప్రజలే అంతిమ నిర్ణేతలని రాంబాబు అన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో ఇసుక,మద్యము, మట్టి, బియ్యం, భూ దోపిడీలు జరుగుతున్నాయని త్వరలోనే జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రెవెన్యూ క్రీడలను జయప్రదం చేయండి

చీరాల, మేజర్‌న్యూస్: రెవిన్యూ అసోసియేషన్, బాపట్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గౌరవ కలెక్టరు, బాపట్ల వారి సౌజన్యంతో బాపట్లలో అక్టోబర్ 10,11 (రెండు రోజులు) తేదిలలో జిల్లా స్థాయి రెవిన్యూ ఉద్యోగుల క్రీడలు – సాంస్కృతిక ఉత్సవాలు కార్యక్రమాలలో భాగంగా నిర్వహించే క్రీడోత్సవాలలో రెవిన్యూ ఉద్యోగులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఏ.పీ. రెవిన్యూ అసోసియేషన్ చీరాల డివిజన్ అధ్యక్షులు కే. గోపీకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చీరాల ఆర్డీవో కార్యాలయంలో రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్ర శేఖర్ నాయుడు చేతుల మీదగా క్రీడల బ్రోచర్ ఆవిష్కరణ చేశారు. తదుపరి నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ డివిజన్ కమిటీ ఆర్డీవో ఘనంగా సత్కరించారు.డివిజన్ కార్యదర్శి పీకా సురేష్, జిల్లా అధ్యక్షులు సిహెచ్.సురేష్ బాబు, జిల్లా క్రీడల కార్యదర్శి డి.అర్జున్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సత్యనారాయణ, డివిజన్ కోశాధికారి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ, తేజ, రమేష్, నారాయణమ్మ, కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

## రాచూరి పెద్దమ్మతల్లికి గాయత్రీదేవి అలంకరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయదశమి పండుగ సందర్భంగా సిఎస్ పురంలోని వి.ఆర్. నగర్ నందు వెలసిన శ్రీరాచూరి పెద్దమ్మతల్లి దేవ స్థానంలో రెండవరోజు మంగళవారం అమ్మవారిని గాయత్రీదేవిగా అలంకరణ చేసి అర్చకులు పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఉదయం పెద్దమ్మతల్లి మూలవిరాట్టుకు పంచామృత అభిషేకం నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో గాయత్రీ దేవిగా అలంకరణ చేసి కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పెద్దమ్మతల్లి దేవస్థానం నందు అమ్మ వారిని విశేష అలంకరణ చేసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు భక్తులు పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

## సముద్ర నాచు పెంపకంపై శిక్షణ



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగంజాం పంచాయతీ పల్లెపాలెం సచివాలయం నందు బాపట్ల జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఫిషర్ మాన్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ వారి సహకారంతో మంగళవారం 60మంది మత్స్యకారులకు సముద్ర నాచు పెంపకంపై శిక్షణ, డిమాన్ స్టేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా సముద్ర నాచు ఉత్పత్తి వినియోగం, విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన,ఉత్పత్తుల కొనుగోలుపై మత్స్యకారులకు అవగాహన కల్పించారు. సముద్ర నాచు పెంపకంతో మత్స్యకారుల స్థితిగతులు ఎలా మెరుగుపడతాయో వారికి వివరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ ఎన్‌వికెఆర్ మత్స్య పాలిటెక్నిక్ కళాశాల డా.డి.అనుపమ, జిల్లా మత్స్యశాఖఅధికారి కె.శ్రీనివాస్ నాయక్, జిల్లా మత్స్య శాఖ ఉప సంచాలకులు పి.గాలి దేవుడు, స్థానిక సర్పంచ్ నక్కలకృష్ణ, మత్స్యశాఖ సహాయ సంచాలకులు బి.కృష్ణ కిషోర్, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఏమ్.రవీంద్ర, కిషోర్ రెడ్డి, మండల ఏపిఎం సుబ్బారావు, మాధవి, మత్స్యకారులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ స్వచ్ఛత హి సేవా

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద పీఆర్సీ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలలో మంగళవారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది, గ్రామస్తులు కలిసి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద పీఆర్సీ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ పరిసర శుభ్రత, పారిశుధ్యంపై డాక్టర్ శ్రీనాథ్ అవగాహన కల్పించారు. గ్రామస్తులకు శుభ్రమైన వాతావరణం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, వ్యాధుల నివారణ గురించి వైద్యులు వివరించారు. స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో, స్థానికులు చురుకుగా పాల్గొనడం విశేషం. ప్రతి ఇంటి ఆవరణం పరిశుభ్రంగా ఉండాలి. స్వచ్ఛత అనేది ఆరోగ్యానికి మూలస్తంభం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ భారత్‌లో బాపట్ల జిల్లా మొదటి స్థానం ఉండాలి

### ప్లాస్టిక్ రహిత బాపట్ల జిల్లా నిర్మాణానికి కృషి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్



సూర్య ప్రతినిధి బాపట్ల: స్వచ్ఛ్ బాపట్ల జిల్లాగా తయారీలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్వచ్ఛ్ భారత్, స్వచ్ఛత హి, ఈకెవైసి, తల్లికి వందనం, మన మిత్ర,సచివాలయ సేవలు, డోర్ టు డోర్ చెత్త సేకరణ వంటి అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్‌డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ్ బాపట్ల జిల్లాగా తయారీలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పని చేయాలన్నారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా మొదటిస్థానంలో ఉండేలా అధికారులు అందరు సమన్వయంతో పనిచేయాలన్నారు. అధికారులు పని చేయాలన్న ఆలోచనలతో పని చేయాలని చేసిన పనికి సంబంధించి నిజమైన రిపోర్ట్ ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ రహిత బాపట్ల జిల్లాల 9 భాగంగా అధికారులు ప్రజలు ఎన్జీవోలు భాగస్వామి కావాలన్నారు. ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ గ్లాసులు ప్లాస్టిక్ కవర్లు సేకరించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. క్లీన్ అండ్ గ్రీన్‌లో భాగంగా ప్రతి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటాలని కార్యాలయ ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ నుంచి డిపి ఓ.ప్రభాకర్ రావ్, సిపిఓ. ఏ.ఎస్.రాజు, డియల్‌డి ఓ.విజయలక్ష్మి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం కోసమే స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్



పిట్లలవానిపాలెం, మేజర్‌న్యూస్: మహిళల ఆరోగ్యం కోసమే స్వస్త నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని బాపట్ల డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మావతి అన్నారు. మండల కేంద్రం పిట్టలవానిపాలెం గ్రామంలో మంగళవారం పబ్లిక్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన శిబిరాన్ని ఎంపీడీవో శేఖర్, బాపట్ల డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మావతి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బోలగాని శ్రీనివాసరావు, శివరామరాజు ప్రారంభించారు. శిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారిణి తెలిపారు. వైద్యులు బి.సునీల్ కుమార్, బిజె సునీత, చిన్న గురువులు, పి.సందీప్, బాలసుధ, టీవీ కోటేశ్వరరావు, రామ్మోహన్రావు, కే.లిఖిత, దుహానా షరీఫ్, కెజియా గ్రేస్, ప్రమీల పాల్గొని ప్రజలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## ప్రభుత్వ రాయితీలు వినియోగించుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని పరిశ్రమల శాఖ ప్రోత్సాహక అధికారి గోగినేని థామ్సన్ అన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం, ఒంగోలు వారిచే కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లో రాంప్ కార్యక్రమంలో భాగంగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకుపై ఉదయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం సర్టిఫికెట్ ప్రాముఖ్యత, ఉపయోగాలు, పిఎంఈజిపి పథకం, రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇచ్చే రాయితీలు, పరిశ్రమలు స్థాపించడానికి కావలసిన అనుమతులు గురించి పరిశ్రమల శాఖ ప్రోత్సాహక అధికారి గోగినేని థామ్సన్ వివరించారు.

## సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు : ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల: సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. సోషల్ మీడియా వేదిక కించపరిచే విధంగా పోస్టులు చేసిన వారిని బాపట్ల జిల్లా పోలీసులు మంగళవారం అరెస్టు చేసి నోటీసులు జారీ చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సోషల్ మీడియా పై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంచడం జరిగిందన్నారు. సోషల్ మీడియా వేదికలలో మహిళలు, ఇతరులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడిన, అసభ్యకరమైన రీతిలోపోస్టులు పెట్టిన, కులాలు, మతాల మధ్య విద్వేషాలు సృష్టించే విధంగా పోస్టులు చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల ఈ ఘటనపై పలువురికి నోటీసులు కూడా జారీ చేయడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టేటప్పుడు వాస్తవాలు తెలుసుకొని పోస్ట్ చేయాలని సూచించారు. యువత సోషల్ మీడియాని మంచి కోసమే వినియోగించాలని ఎస్పీ తెలిపారు.

## మహిళలకు ఆరోగ్య రక్ష



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది, తద్వారా సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని డాక్టర్ సాయి శ్రీ చరణ్ అన్నారు. మంగళవారం మండలంలోని రాజుబంగారు పాలెం నందు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో స్త్రీలకు రక్తపోటు, మధుమేహం, నోటి కేన్సర్, రొమ్ము కేన్సర్, గర్భాశయ కేన్సర్ సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. వీటితో పాటు తల్లిబిడ్డ సేవలు, వయోవృద్ధుల సేవలు, కిషోర బాలికల ఆరోగ్య పరిక్షలు, క్షయ వ్యాధి స్కానింగ్, మానసిక, ఆయుష్ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి శ్రీ చరణ్, డాక్టర్ భవానీ, సిహెచ్ఓ ఝాన్సీ రాణి, పిహెచ్ఎన్ కే.స్వర్ణలత, హెచ్‌యు ఉల్లారాణి, హెచ్ఎస్ చిరంజీవి, మురళి 104 డిఈఓ పొదిలి రాఘవ, ఎమ్.ఎల్.హెచ్.ఓ.లు, ఏఎన్.ఎమ్.లు, ఆశాలు పాల్గొన్నారు.

## పెరిదేపి, ముప్పరాజుపాలెం గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'



కొండెపి, మేజర్‌న్యూస్: మండలంలోని పెరిదేపి, ముప్పరాజుపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి యం.మాల్యాద్రి అధ్యక్షత వహించి కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏడిఏ ఈ.నిర్మలా కుమారి పాల్గొని ఈ గ్రామాలలో టుబాకో నర్సరీలు పరిచిలించి నర్సరీల సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు మెలుకువలు రైతులకు తెలియజేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరానికి నల్లబర్లి పొగాకు సాగు చేయకూడదని జిఓ జారీ చేసి ఉన్నారు. రైతులు ఎవరు కూడా నల్ల బర్లీ పొగాకు సాగు చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పి.కుమార్, విఏఏ బి.పవిత్ర, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## యూరియా రైతు సేవా కేంద్రంలో లభ్యత

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతులు తమ సాగు చేసే పంట కోసం యూరియా కావలసిన రైతులు రైతు సేవా కేంద్రంలో లభిస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సత్తుకుపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతు సేవా కేంద్రంలో యూరియా ద్వారా అధిక మోతాదు యూరియా వాడకం వలన కలుగు నష్టాలు గురించి కూడా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పొగాకు నారు ముడి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఈ పొలంపిస్తుందిలో చర్చించడం జరిగిందన్నారు వ్యవసాయ నాయకులు హరితేజ పాల్గొన్నారు.